తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి
సోమవారం
31 ఆగస్టు 2026
పేజీలు : 8

## పొలం గట్టున శ్రమజీవులతో
# ఉపముఖ్యమంత్రి భట్టి

- కూలీలతో మమేకమైన డిప్యూటీ సీఎం.. సంక్షేమ పథకాలపై ఆరా
- సన్నబియ్యం, ఉచిత విద్యుత్, ఉచిత బస్సు ప్రయాణంతో లబ్ధిదారుల ఆనందం
- ప్రజల అవసరాలు తీర్చడమే ప్రజా ప్రభుత్వ బాధ్యత: భట్టి విక్రమార్క



**ఖమ్మం, ఆగస్టు 30 (జనంసాక్షి):** మండుటెండను సైతం లెక్కచేయకుండా పొలాల్లో చెమటోడ్చి పనిచేస్తున్న శ్రమజీవులకు ఆదివారం ఓ మధురమైన జ్ఞాపకంగా మిగిలిపోయింది. ఖమ్మం జిల్లా బోనకల్ మండలం రాయన్నపేట శివారులో నియోజకవర్గ పర్యటనలో ఉన్న ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హంగూ ఆర్భాటాలకు దూరంగా పంట పొలాల్లో కూలీ పనులు చేస్తున్న మహిళల వద్దకు వెళ్లి వారితో ఆత్మీయంగా ముచ్చటించారు. మధ్యాహ్న భోజనానికి సిద్ధమవుతూ క్యారేజీలు విప్పుకుంటున్న మహిళల వద్దకు వెళ్లిన భట్టి విక్రమార్క వారిని పలకరించి వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు తమ ఇళ్లకు అందుతున్నాయా అని ఆరా తీశారు. తమ మధ్యకు ఉపముఖ్యమంత్రి రావడంతో మహిళలు ఆనందం వ్యక్తం చేశారు.

**సన్నబియ్యంతో పిల్లలకు కడుపునిండా భోజనం**

ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం గురించి మహిళలను అడిగి తెలుసుకోగా, ప్రస్తుతం ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యంతో ఇంట్లో సంతోషంగా భోజనం వండుకుని తింటున్నామని, తమ పిల్లలు సైతం కడుపు నిండా అన్నం తింటున్నారని తెలిపారు. సంక్షేమ పథకాలతో తమ కుటుంబాలకు ఎంతో ప్రయోజనం కలుగుతోందని చెప్పారు.

**ఉచిత విద్యుత్‌తో ఆర్థిక భారం తగ్గింది**

కరెంటు బిల్లుల గురించి భట్టి విక్రమార్క అడిగి తెలుసుకోగా, తమకు విద్యుత్ బిల్లుల భారం లేదని, ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ అందిస్తోందని మహిళలు తెలిపారు. దీంతో కుటుంబంపై ఆర్థిక భారం తగ్గిందని పేర్కొన్నారు.

**ఉచిత బస్సు ప్రయాణంతో ఎంతో మేలు**

ఇటీవల హైదరాబాద్‌కు కూలీ పనుల కోసం వెళ్లిన సందర్భాలను గుర్తుచేసుకున్న మహిళలు.. ఉచిత బస్సు ప్రయాణం తమకు ఎంతో ఉపయోగపడిందని తెలిపారు. ప్రయాణ ఛార్జీల కోసం ఖర్చయ్యే డబ్బు ఆదా కావడంతో కుటుంబ అవసరాలకు ఆ మొత్తం ఉపయోగపడుతోందని చెప్పారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు తమ జీవితాల్లో మార్పు తీసుకొస్తున్నాయని ఆనందం వ్యక్తం చేశారు.

**ప్రజల అవసరాలు తీర్చడమే ప్రభుత్వ బాధ్యత: భట్టి**

ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ, ప్రజలు ఉచితంగా పొందుతున్న ప్రతి సంక్షేమ పథకానికి సంబంధించిన నిధులను ఆర్థిక శాఖ ఆయా శాఖలకు క్రమం తప్పకుండా విడుదల చేస్తోందని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించడం, వాటిని తీర్చడం, వారి జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావడమే ప్రజా ప్రభుత్వ అసలైన బాధ్యత అని అన్నారు.




# భద్రాచలం కాంగ్రెస్ లో కల్లోలం..

- క్యాంపు ఆఫీసే అడ్డాగా రూ.15 కోట్లకు పైగా వసూళ్లు చేసిన ఎమ్మెల్యే పీఏ
- ఎక్కువ డబ్బును ఆన్‌లైన్ బెట్టింగ్‌లలో పెట్టినట్లు జోరుగా ప్రచారం
- ఎమ్మెల్యే పీఏ బాధితులంతా బంధువులు, ఎమ్మెల్యే అనుచరులే అధికం
- మొన్న కాంగ్రెస్ యువనేత...నిన్న భరత్....నేడు కల్యాణ్

**భద్రాచలం ఆగస్టు 30 (జనంసాక్షి)** పక్కా క్రిమినల్ మైండ్‌తో వ్యవహరించి ఓ సాధారణ ప్రభుత్వ ఉద్యోగి ఎమ్మెల్యేకు ప్రభుత్వ పీఏగా పని చేస్తూ నమ్మించి ఉద్యోగా ఎర పేరుతో కోట్లకు కోట్లు డబ్బులు వసూలు చేసిన ఉదంతం రాష్ట్రంలో సంచలనంగా మారింది. భద్రాచలం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో పని చేస్తూ ఎమ్మెల్యే పీఏగా అవకాశం రావడంతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో తనకు అందివచ్చిన అవకాశాన్ని ఉప యోగించుకొని ఆర్థిక మోసాలకు పాల్పడి తిరిగి ఆ డబ్బును సైతం ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లలోనే పెట్టుబడి పెట్టి భారీగా నష్టపోయినట్లు ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. ఎమ్మెల్యే పీఏ కల్యాణ్ వలన నష్టపోయిన బాధితుల్లో ఎక్కువగా ఎమ్మెల్యే అనుచరులు, వార్తా లోపలి పేజీలో

# గోదావరి తీరాన భక్తి పారవశ్యం!

- గోదావరి మాతకు దివ్య హారతులు..
- జయజయధ్వానాలతో మార్మోగిన భద్రాచలం..
- శ్రావణ మంగళ గౌరీ, మహాలక్ష్మి ప్రీత్యర్థం ప్రత్యేక పూజలు..
- అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు..



**భద్రాచలం ఆగస్టు 30 (జనంసాక్షి)** భద్రాచలం పుణ్యక్షేత్రంలో గోదావరి తీరాన ఆదివారం ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది. శ్రావణ బహుళ విదియ సందర్భంగా శ్రావణ మంగళ గౌరీ, శ్రావణ మహాలక్ష్మి ప్రీత్యర్థం గోదావరి మాతకు దివ్య నదీహారతి నిర్వహించారు. గోదావరి కరకట్ట వద్ద జరిగిన ఈ కార్యక్రమంతో స్నాన ఘట్టాలు భక్తి పారవశ్యంతో నిండిపోయాయి. భద్రాద్రి పురోహితుల సంఘం అధ్యక్షుడు రామవజల రవికుమార్ ఆధ్వర్యంలో జరిగిన నదీహారతి కార్యక్రమంలో పురోహితులు ప్రత్యేక పూజలు నిర్వహించి గోదావరి మాతకు హారతులు సమర్పించారు. ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణం నుంచి గోదావరి మాతకు భక్తిశ్రద్ధలతో హారతులు సమర్పించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ.. భద్రాద్రిలో ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న గోదావరి హారతి కార్యక్రమం ఆధ్యాత్మికంగా ఎంతో విశిష్టమైనదన్నారు. గణపతి పూజ, దీపోత్సవంతో పాటు గోదావరి నదికి అష్టోత్తర శతనామార్చన నిర్వహించి లోకకల్యాణాన్ని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. గోదావరి మాత ఆశీస్సులతో ప్రజలు ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అనంతరం శాంతి మంత్ర పఠనం నిర్వహించారు. పాపకొల్లు వీరభద్రశర్మ ప్రసాదాన్ని సమర్పించగా, భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. నదీహారతి కార్యక్రమానికి అవసరమైన పూజా సామగ్రిని భద్రాచలం రెడీమేడ్ బట్టల షాప్ అసోసియేషన్ అందించింది. ఈ కార్యక్రమంలో పురోహితులు పవన్‌కుమార్ శర్మ, తిరుపతిరావు, పీవీఎస్ఎన్ రెడ్డి, రామకృష్ణ, శివబాబు, చంద్రశేఖర్, రామ్‌చరణ్ తేజ, రామాచారి తదితరులతో పాటు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భద్రాచలం కాంగ్రెస్‌లో కల్లోలం

పీఏ కల్యాణ్ కుటుంబానికి సన్నిహితంగా మెలిగే వారు, కార్యాలయంకు వివిధ పనుల కోసం వచ్చే వారే అధికంగా ఉన్నట్లు తెలుస్తోంది. అసలు ఇంత మందిని మోసం చేసి డబ్బులు సంపాదించడం ఒక్కరి వల్ల అయ్యేది కాదని, కల్యాణ్‌ను లోతుగా విచారిస్తే మరికొందరు సైతం బయటకు వచ్చే అవకాశం ఉందని పలువురు బాధితులు వాపోతున్నారు. ఎమ్మెల్యే పీఏగా పనిచేసిన కల్యాణ్ పై ఉద్యోగాలు, బదిలీలు, పోస్టింగ్ లు తదితర అంశాల పేరుతో డబ్బులు తీసుకున్నారంటూ వరుసగా ఆరోపణలు, ఫిర్యాదులు వెలువడుతున్నాయి. ముఖ్యంగా ఎమ్మెల్యేను నమ్ముకుని కార్యాలయానికి వచ్చే ఆయన అనుచరులే బాధితులుగా మారడం కలకలం రేపుతోంది. భద్రాచలంకు చెందిన ఓ ప్రముఖ వైద్యుడు తన సమీప కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు ఇప్పించాలని కోరుతూ రూ.20 లక్షలకు పైనే ముట్టజెప్పినట్లు ప్రచారం సాగుతోంది. అలాగే జిల్లాలో ఇటీవల క్రమశిక్షణ చర్యలకు గురైన ఓ అబ్కారీ శాఖకు చెందిన వ్యక్తి సైతం రూ.10 లక్షలు సమర్పించుకున్నట్లు వినికిడి. ఇలా నష్టపోయిన బాధితులు సుమారు సంఖ్య 100 నుంచి 150 మంది వరకు ఉండొచ్చని తెలుస్తోంది. కాగా ఎమ్మెల్యే పీఏ కల్యాణ్ ఇప్పటకే కొత్తగూడెం జిల్లాకు చెందిన పోలీసుల ఎదుట లొంగిపోయినట్లు తెలుస్తోంది.

**- నమ్మకమే పెట్టుబడిగా.. నగదు వసూళ్లు?**

ఎమ్మెల్యే కార్యాలయంలో గత రెండున్నర సంవత్సరాలుగు విధులు నిర్వహించడం, నియోజకవర్గ ఎమ్మెల్యేకు అధికారిక పీఏగా పని చేస్తున్న కల్యాణ్ మాటలను ప్రతి ఒక్కరు విశ్వస్తూ వచ్చారు. ఎమ్మెల్యేతో పాటు ప్రతి నిత్యం తిరిగే కొందరు కాంగ్రెస్ నాయకులు, నిరుద్యోగులు, భద్రాచలం డివిజన్‌లో పని చేసే ఉద్యోగులు, కాంట్రాక్టర్లతో పాటు మణుగూరు ప్రాంతంకు చెందిన వారు సైతం కల్యాణ్‌ను కలిసేందుకు వచ్చేవారని తెలుస్తోంది. మణుగూరు బీటీపీఎస్ భూ నిర్వాసితుల వివరాలను సేకరించి వారిని తన ఉచ్చులోకి దింపి కోట్ల రూపాలు ఉద్యోగాలు ఇప్పిస్తానని వసూలు చేసినట్లు సమాచారం. అలాగే భద్రాచలం డివిజన్‌లోని భద్రాచలం, దుమ్ముగూడెం, వెంకటాపురం తదితర ప్రాంతాలకు చెందిన పలువురు ఎమ్మెల్యే అనుచరులు కూడా డబ్బులు చెల్లించినట్లు సమాచారం. వసూలు చేసిన నగదును కల్యాణ్ తన ఖాతాలో కాకుండా అతని కుటుంబ సభ్యుల ఖాతాలకు పంపేలా ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. డబ్బులు చెల్లించిన కొందరికి వివిధ ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల పేర్లతో నియామక ఉత్తర్వులు ఇచ్చినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. అనంతరం సర్టిఫికెట్ల పరిశీలన, కార్యాలయ ప్రక్రియ, ఇతర కారణాలు చెబుతూ వారిని నెలల తరబడి తిప్పినట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యే కార్యాలయంలో కొన్ని నకిలీ నియామక పత్రాలు, ఆర్డర్ కాపీలు కనిపించినట్లు సమాచారం. అలాగే ఉద్యోగాల వ్యవహారంతో పాటు ఇసుక ర్యాంపుల కేటాయింపుల పేరుతోనూ పలువురిని సంప్రదించినట్లు ఆరోపణలు వస్తున్నాయి. నల్గొండ, ములుగు, ఖమ్మం జిల్లాలకు చెందిన కొందరు ఇసుక కాంట్రాక్టర్లతో పరిచయాలు పెంచుకుని ర్యాంపులు ఇప్పిస్తానని చెప్పినట్లు ప్రచారం సాగుతోంది.

**- భద్రాచలం కాంగ్రెస్లో కల్లోలం.**

కాంగ్రెస్లో పాతుకుపోయిన పలువురు నాయకులు ప్రజలను మోసం చేస్తూ ఒక్కక్కరుగా బయటకు వస్తున్నారు. ఇసుక సీనరేజి స్కాంలో ఓ యువ కాంగ్రెస్ నేత బయటకు రాగా అతన్ని పార్టీ నుంచి పక్కన పెట్టారు. అలాగే రూ.20 కోట్లకు పైగా అప్పులు చేసి ఎమ్మెల్యే అనుచరుడుగా చలామణి అయిన కాంట్రాక్టర్ భరత్ ఇటీవల జైలుకెళ్లాడు. తాజాగా ఎమ్మెల్యే పీఏ కల్యాణ్ రూ.10 కోట్లకు పైగా ఉద్యోగాల పేరుతో వసూలు చేసి పోలీసుల చేతికి చిక్కాడు. ఇలా భద్రాచలం డివిజన్ కాంగ్రెస్లో వరుస ఆర్థిఖ సంక్షోభాలు బయటకొస్తున్నాయి. భద్రాచలంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలుపొందిన డాక్టర్ తెల్లం వెంకట్రావు అనంతరం కాంగ్రెస్ పార్టీలోకి మారి ఎమ్మెల్యేగా చెలామణి అవుతున్నాడు. దీంతో సాధారణ ఎన్నికలకు ముందు బీఆర్ఎస్లో ఉన్న పలువురు కాంగ్రెస్ పార్టీలోకి మారి తమ పనులను చక్కబెట్టుకుంటూ కాలం కొనసాగిస్తున్నారు. కొందరు మరో అడుగు ముందుకే ఎమ్మెల్యే పేరును ఉపయోగించి పైరవీలు, కాంట్రాక్టులు, ఇసుక రీచ్‌లలో చేరడం, ఉద్యోగస్తుల తరపున సిఫార్సులు, ప్రభుత్వ పథకాలు ఇప్పించేందుకు నగదు తీసుకోవడం ఇలా ప్రజల అవసరాలను తమ పెట్టుబడిగా మార్చుకుంటూ ఎమ్మెల్యే నీడన బ్రతికేస్తున్నారు. ఈ క్రమంలోనే అక్రమార్జన భారీగా పెరిగి చివరకు అది బయటపడుతోంది.

**-మొన్న కాంగ్రెస్ యువనేత...నిన్న భరత్.....నేడు కల్యాణ్**

భద్రాచలం ఎమ్మెల్యే వెంటే తిరుగుతూ ఆయన పేరు చెప్పి అక్రమార్జనకు తెరలేపుతున్న వారికి కొదవ లేదు. ఆరు నెలల క్రితం యువజన కాంగ్రెస్ నాయకుడు చర్ల మండలంలో ఇసుక రీచ్‌ల నిర్వాహాలను బెదిరింపులకు పాల్పడి వారితో ఘర్షణకు సైతం దిగడంతో పాటు నడి రోడ్డుపైనే కొట్టాడు. అలాగే ఇసుక రీచ్‌లు ఇప్పిస్తానని నమ్మించి మోసం చేయడంతో పలువురు తమ డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేయడం, ఈ విషయం సామాజిక మాద్యమాల్లో రావడంతో అతన్ని ఎమ్మెల్యే దూరం పెట్టాడు. ఈ ఎపిసోడ్ మరువక మురవక ముందే మరో కాంగ్రెస్ నేత, కాంట్రాక్టర్ భరత్ తెరపైకి వచ్చాడు. కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే వెంట తిరుగుతూ తనకున్న పలుకుబడిని ఉపయోగించి రూ.30 కోట్ల మేర అప్పులు చేసి ఊరు వదిలి కేరళకు పారిపోయాడు. దీంతో కొత్తగూడెం పోలీసులు అతన్ని వెతికిపట్టుకొచ్చి జైలుకు పంపారు. తాజాగా ఎమ్మెల్యే పీఏ కల్యాణ్ రూ.10 కోట్లకు పైగా ఉద్యోగాల ఎర పేరుతో వసూలు చేసి మరోసారి ఎమ్మెల్యే పరువును బజారుకీడ్చి పోలీసులకు లొంగిపోయాడు.

# డాక్టర్ రాములు నాయక్ చేసిన సేవలు చిరస్మరణీయం

## పేద ప్రజల డాక్టర్‌గా ఎంతోమందికి సేవలందించారు

## దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

**చందంపేట ఆగస్టు 30(జనం సాక్షి)**

డాక్టర్ నేనావత్ రాములు నాయక్ పేద ప్రజలకు చేసిన సేవలు చిరస్మరణీయమని, పేద ప్రజల డాక్టర్‌గా ఆయన ఎంతోమందికి వైద్య సేవలు అందించారని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఆదివారం డాక్టర్ నేనావత్ రాములు నాయక్ ప్రథమ వర్ధంతి సందర్భంగా చందంపేట మండలం గన్నేర్లపల్లి గ్రామంలోని ఆయన వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాటు చేసిన డాక్టర్ రాములు నాయక్ విగ్రహాన్ని రమావత్ రవీంద్ర కుమార్ ఆవిష్కరించారు. అనంతరం విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమావత్ రవీంద్ర కుమార్ మాట్లాడుతూ.. డాక్టర్ రాములు నాయక్ చేసిన సేవలు మరువలేనివని అన్నారు. పేద ప్రజల పట్ల ప్రత్యేక శ్రద్ధతో వైద్య సేవలు అందిస్తూ, ఎంతోమందికి అండగా నిలిచారని కొనియాడారు. ఆపదలో ఉన్న వారికి వైద్యం అందిస్తూ ప్రజల మన్ననలు పొందిన ఆయనను ఎప్పటికీ ప్రజలు గుర్తుంచుకుంటారని అన్నారు. డాక్టర్ రాములు నాయక్ భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన అందించిన సేవలు, ప్రజలతో ఆయనకు ఉన్న అనుబంధం, ఆయన జ్ఞాపకాలు ఎప్పటికీ పదిలంగా ఉంటాయని రవీంద్ర కుమార్ అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఎంఏ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, జార్పుల లోక్య నాయక్, వడ్త్య దేవేందర్ నాయక్, కేతావత్ హరిలాల్, వడ్త్య బాలు నాయక్, సర్పంచులు నేనావత్ భరత్, రమావత్ తులసీరాం, కౌన్సిలర్ అజయ్ చంద్ర, మాజీ కౌన్సిలర్ జయప్రకాశ్, నేనావత్ జైపాల్ నాయక్, నేనావత్ నాగార్జున నాయక్, కిషన్ నాయక్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# బడుగు బలహీన వర్గాలపై దాడులా.. ఇదేనా కాంగ్రెస్ సామాజిక న్యాయం

## కోదాడలో బీసీ జనసభ, యాదవ హక్కుల పోరాట సమితి ఆగ్రహం

**కోదాడ టౌన్ ఆగస్టు 30 (జనంసాక్షి);**

బడుగు, బలహీన వర్గాల ప్రజలపై అక్రమ కేసులు బనాయించి దాడులకు పాల్పడడమే కాంగ్రెస్ ప్రభుత్వం చెప్తున్న సామాజిక న్యాయమా అని బీసీ జనసభ, యాదవ హక్కుల పోరాట సమితి నాయకులు నిలదీశారు. ఆదివారం కోదాడ పట్టణంలో మదలా ఉపేందర్ యాదవ్, గంధం కనకమ్మకులకు మద్దతుగా వివిధ బీసీ సంఘాల ఆధ్వర్యంలో కోదాడలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో నాయకులు మాట్లాడాతూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా సామాజిక న్యాయం కోసం పాదయాత్రలు, జోడో యాత్రలు చేస్తుంటే తెలంగాణలో కాంగ్రెస్ పాలనలో ఎస్సీ, ఎస్టి, బీసీలపై దాడులు జరగడం దారుణమన్నారు. మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి రాఖీ పండగ రోజు మీరు మీ సోదరితో ఎంతో సంతోషంగా రాఖీ కట్టించుకోవచ్చు. కానీ మా అక్కాచెల్లెళ్లు తమ సోదరుడికి రాఖీ కట్టడానికి వస్తే వారిపై దాడులు చేసి, అసభ్యకరంగా ప్రవర్తిస్తారా అని ప్రశ్నించారు. బాధితులకు తక్షణమే న్యాయం చేసి, బాధ్యుడైన సీఐ శివశంకం "ను వెంటనే సస్పెండ్ చేయాలని, ఉపేందర్‌పై మోపిన అక్రమ కేసులను ఎత్తివేయడంతో డిమాండ్ చేశారు. డబ్బా షాప్ ను పునరుద్ధరించి, ఆమెకు జీవనోపాధి కల్పించి నష్టపరిహారం చెల్లించాలని స్పష్టం చేశారు. డిమాండ్లను పరిష్కరించకపోతే హ్యూమన్ రైట్స్ కమిషన్, మహిళా కమిషన్‌ను ఆశ్రయిం చడంతో పాటు హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షులు రాజారాం యాదవ్, యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్, లోడంగి గోవర్ధన్, మేకల కృష్ణయ్య యాదవ్, రవి యాదవ్, జటంగి వెంకట నరసయ్య యాదవ్, రేణుక యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఇంద్రవెల్లి ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగ

**సూర్యాపేట (జనంసాక్షి):**

జిల్లా కేంద్రంలోని తాళ్లగడ్డలో గల శ్రీఇంద్రవెల్లి ముత్యాలమ్మ అమ్మవారి బోనాల వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుండే భక్తులు అమ్మవారి దర్శనానికి బారులు తీరారు. మహిళా భక్తులు బోనంతో దేవాలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి బోనం సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు. కోరిన కోరికలు తీర్చే తల్లిగా, తమను కంటికి రెప్పలా కాపాడే ముత్యాలమ్మ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, పాడి పంటలతో సుఖ సంతోషాలతో అందరూ వర్ధిల్లాలని భక్తులు వేడుకున్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు. అమ్మవారిని పలువురు ప్రముఖులు, నాయకులు, అధికారులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. శివసత్తుల నృత్యాలు, బోనాలు, భారీగా తరలి వచ్చిన భక్తులతో తాళ్లగడ్డ ప్రాంతమంతా సందడి



నెలకొంది. అంతకుముందు మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి, ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్, మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ షఫీవుల్లా, ప్రముఖ వైద్యులు డాక్టర్ రామ్మూర్తి యాదవ్, కుంట్ల ధర్మార్జున్ తదితర ప్రముఖులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ వేడుకల్లో దేవాలయ కమిటీ అధ్యక్షులు బైరు వెంకన్న గౌడ్, దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# తలసేమియా వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి



- ○ బాధితుల జీవితాల్లో వెలుగులు నింపడమే నిజమైన వేడుక..
- ○ సంకల్ప వార్షికోత్సవంలో సీటీసీ అడిషనల్ డీసీపీ .విజయ్‌బాబు, జీజీహెచ్ డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్

**ఖమ్మం కార్పొరేషన్, ఆగస్టు 30 (జనంసాక్షి)**
తలసేమియా వ్యాధి నిర్మూలనకు సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ ఒక బాధ్యతగా పనిచేయాలని, బాధితులకు అండగా నిలిచి వారి జీవితాల్లో వెలుగులు నింపడమే నిజమైన వేడుక అని సీటీసీ అడిషనల్ డీసీపీ విజయ్ బాబు పేర్కొన్నారు. సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ 16వ వార్షికోత్సవ వేడుకలను ఆదివారం ఖమ్మంలో ఘనంగా నిర్వహించారు. సంస్థ ఫౌండర్ అనిత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఈ.విజయ్‌బాబు మాట్లాడుతూ కేవలం వార్షికోత్సవాలు జరుపుకోవడమే కాకుండా, తలసేమియా బాధితుల సంఖ్యను తగ్గించేందుకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. సంకల్ప సంస్థ గత 16 ఏళ్లుగా అందిస్తున్న సేవలు మార్గదర్శనీయం అని కొనియాడారు. రక్తం కొరతతో ఏ ఒక్క తలసేమియా చిన్నారి ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో పోలీస్ శాఖ తరపున ఎల్లప్పుడూ పూర్తి సహకారం అందిస్తున్నామని,భవిష్యత్తులోనూ తమ మద్దతు కొనసాగుతుందని హామీ ఇచ్చారు. రక్తదానం చేయడం వల్ల ఒక ప్రాణాన్ని కాపాడవచ్చనే అవగాహనను ప్రతి ఒక్కరిలోనూ పెంచాలని ఆయన పిలుపునిచ్చారు. తలసేమియా బాధితులకు మెరుగైన జీవనాన్ని, భరోసాని అందించడమే మనందరి ప్రధాన లక్ష్యం కావాలని ఆకాంక్షించారు.

**పిల్లల ఆరోగ్యంతో పాటు ఉన్నత భవిష్యత్తు ముఖ్యం..**
సమాజంలో ఎదురయ్యే ఆరోగ్య సమస్యలను అధిగమిస్తూ పిల్లలు ఉన్నతమైన భవిష్యత్తును సాధించాలని ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి (జీజీహెచ్) డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ పిలుపునిచ్చారు. సొంత కుటుంబ సభ్యుల సమస్యలనే పట్టించుకోలేని వర్తమాన సమాజంలో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు రవి, అనిత బాధ్యతాయుతంగా పిల్లల సంక్షేమం కోసం సేవలు అందించడం విశేషమన్నారు. పిల్లలను సమాజంలో ఇతరులతో సమానంగా చూడాలని, వారి ఆరోగ్యం, భవిష్యత్తు పట్ల సమాజం సానుకూల దృక్పథంతో ముందుకు రావాలన్నారు.

**పిల్లలతో ముఖాముఖి..**
కార్యక్రమంలో భాగంగా డాక్టర్ కిరణ్ కుమార్ తలసేమియా చిన్నారులతో నేరుగా ముచ్చటించి, వారి భవిష్యత్ లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు. చిన్నారుల తమ లక్ష్యాలను సాధించాలని, పూర్తి ధైర్యవంతులుగా ఎదగాలని సూచించారు. ఏఆర్ ఆర్ఐ కామరాజు మాట్లాడుతూ తలసేమియా చిన్నారులకు ఎప్పుడు రక్తం అవసరమైనా రక్తదానం చేసేందుకు తాము సిద్ధంగా ఉంటామని అన్నారు. సేవా కార్యక్రమాలు నిర్వహించే సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థకు సహకారం అందిండం ద్వారా తాము సేవలో భాగం అవుతున్నామని, ఇది మానసిక సంతృప్తినిస్తుందని అన్నారు. అనంతరం రక్తదాతలను, చిన్నారుల కోసం సంస్థకు సహకారం అందిస్తున్న దాతలను ఘనంగా సత్కరించారు. ఈ వేడుకల్లో చిన్నారులు తమ ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ డి.నారాయణమూర్తి, డాక్టర్ లక్ష్మీదీప, సంస్థ ఉపాధ్యక్షురాలు పి.పావని, ప్రముఖ విద్యావేత్తలు భాగ్య, మమత, సామాజికవేత్త అనురాధ, సంస్థ బాధ్యులు పి.రవిచందర్, పి.ఉదయ్‌భాస్కర్, ఆర్.కస్తూరి, పి.వంశీకిరీటి, సువర్ణకుమారి, ఏఆర్ కానిస్టేబర్ క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.



## బంద్‌ను విజయవంతం చేయాలి

**కోదాడ( జనం సాక్షి):**
కోదాడ పట్టణంలో 32 వ వార్డులో పాన్ డబ్బా నిర్వహించుకుంటూ జీవనం సాగిస్తున్న నిరుపేద మహిళ గంధం కనకమ్మ పై కోదాడ సీఐ శివ శంకర్ దౌర్జన్యంగా వ్యవహరించారని ఆరోపిస్తూ బీఆర్ఎస్ తలపెట్టిన బంద్‌ను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ కోరారు. ఆదివారం కోదాడ పట్టణంలో మార్నింగ్ వాక్‌లో భాగంగా ప్రజలను కలిసి బంద్‌కు మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. పేద మహిళపై దౌర్జన్యంగా వ్యవహరించడం సరికాదని, ప్రజల హక్కులను కాపాడాల్సిన పోలీసులే ఇలా వ్యవహరించడం బాధాకరమని అన్నారు. బాధిత మహిళకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని తెలిపారు. కనకమ్మకు న్యాయం చేయడంతో పాటు ఘటనకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజలు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## పింఛన్ల కోసం దరఖాస్తు చేయుటకు నేడు ఆఖరి తేది

**జాజిరెడ్డిగూడెం మండల (జనంసాక్షి):**
ప్రభుత్వం కొత్తగా అందించే చేయూత పింఛన్ల కోసం అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవడానికి సోమవారం ఆఖరి రోజు అని జాజిరెడ్డి గూడెం ఎంపీడీవో పల్లపు ఝాన్సీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విడతలో వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, గీత, చేనేత కార్మికులు, తల సేమియా, పైలేరియా హీమో ఫీలియా, సికిల్ సిల్ బాధితులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## పశు గ్రాస నిల్వలను ఏర్పాటు చేసుకోవాలి

**జాజిరెడ్డిగూడెం మండల (జనంసాక్షి):**
ఎల్లినో ప్రభావంతో ఏర్పడిన వర్షాభావ పరిస్థితిలో మూలంగా రైతులు ముందస్తుగా ప్రజల కోసం పశుగ్రాస నిలువలు ఏర్పాటు చేసుకోవాలని మండల పశు వైద్య అధికారి డాక్టర్ అంతటి అనిల్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తక్కువ నీటితో పెరిగే మేత పంటలను సాగు చేసుకోవాలని, పశువుల కోసం ప్రత్యేకంగా సాగునీటి ఏర్పాట్లను కల్పించుకోవాలని సూచించారు.



## ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా జగన్ రెడ్డి ఏకగ్రీవం ఎన్నిక

**కనగల్లు ఆగస్టు 30 (జనంసాక్షి)**
టీయూడబ్ల్యూజే (ఐజేయు) అనుబంధం మండల ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశం ఆదివారం మండల కేంద్రంలో జరిగింది. ఈ సమావేశానికి టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ వృత్తిపరమైన జర్నలిజంలో పనిచేస్తున్న పాత్రికేయ మిత్రులకు సంఘం అండదండలుగా నిలుస్తుందని పాత్రికేయులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైన టీయూడబ్ల్యూజే ఆదుకుంటుందని గుర్తు చేశారు. అక్కడేషన్ విషయంలో ఎలాంటి చిన్న పత్రికలు పెద్ద పత్రికలు తేడా లేకుండా వృత్తిలో కొనసాగుతున్న ప్రతి జర్నలిస్టుకి అక్రిడేషన్ ఇచ్చే విధంగా సంఘం కృషి చేస్తుందని గుర్తు చేశారు. అనంతరం మండల కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షులుగా సుంకిరెడ్డి జగాల్ రెడ్డి.,(ఆంధ్రప్రభ) మండల ప్రధాన కార్యదర్శిగా మల్లెపల్లి నరసింహ,(జనం సాక్షి) ఉపాధ్యక్షులుగా దాసిరెడ్డి నవీన్ రెడ్డి (సాక్షి) మహేశ్వరం రమేష్,(ఆంధ్రజ్యోతి) కోశాధికారిగా రాయల సునీల్ కుమార్,(సూర్య) కార్యదర్శిగా పాలకూర లింగస్వామి,(మన తెలంగాణ) సహాయ కార్యదర్శిగా తొరకొప్పుల నాగరాజ్,(దిశా) కార్యవర్గ సభ్యులుగా చీరేటి వంశీధర్ రెడ్డి, మాచర్ల లక్ష్మీనారాయణ, సురగల హరీష్ తదితలని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి తోటి శ్రీనివాస్, అక్షర కలం చీఫ్ ఎడిటర్ పిట్టల రామకృష్ణ లు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ రాజ్యంలో నెరవేరుతున్న పేదల సొంతింటి కల

**సూర్యాపేట (జనంసాక్షి):**
ఇండ్లు లేని ప్రతి నిరుపేదకు పక్కా ఇండ్లు కట్టించి ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికి దశల వారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్ అన్నారు.ఆదివారం సూర్యాపేట మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు రాయిని గూడెంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి, మాజీ కౌన్సిలర్ ఎడ్ల గంగా భవాని వీరమల్లు యాదవ్, 11వ వార్డు అధ్యక్షుడు నంద్యాల మహేష్ రెడ్డితో కలిసి ఉప్పునూతల మంగమ్మ, సందనబోయిన రేణుక ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ పేదల సొంతింటి కలలను కాంగ్రెస్ ప్రభుత్వం నిజం చేస్తుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పని చేస్తుందని పేర్కొన్నారు.ఎన్నో సంవత్సరాలుగా సొంతిల్లు లేక అద్దె ఇళ్లలో ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలకు ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా గౌరవప్రదమైన జీవనం అందుతుందని తెలిపారు.ప్రతి నియోజకవర్గానికి 3500 ఇళ్ల మంజూరు ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఇల్లు లేని నిరుపేదల జీవితాల్లో వెలుగు నింపుతున్నామని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాసంక్షేమ పథకాలు మహిళల ఆర్థిక సాధికారత కోసం మహాలక్ష్మి పథకం, రైతులకు రైతు భరోసా, ఉచిత విద్యుత్, గృహ వినియోగదారులకు 200 యూనిట్ల ఉచిత కరెంట్, రూ.500కే గ్యాస్ సిలిండర్, యువతకు ఉపాధి అవకాశాలు వంటి పథకాలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువస్తున్నాయని అన్నారు.ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా ప్రతి హామీని అమలు చేస్తున్నట్లు తెలిపారు.

# తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బోనాల పండుగ



**సూర్యాపేట (జనంసాక్షి):**
తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బోనాల పండుగ అని మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని తాళ్లగడ్డలో ఇంద్రవెల్లి ముత్యాలమ్మ అమ్మవారి బోనాల పండుగ సందర్భంగా అమ్మవారు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సూర్యాపేట పట్టణ ప్రజలందరిపై, ముఖ్యంగా తాళ్లగడ్డ కాలనీ వాసులపై ఆ జగన్మాత ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.ఆ తల్లి దయతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు,మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ,బీజేపీ పట్టణ అధ్యక్షులు బూర మల్సూర్ గౌడ్,అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కిషన్, మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎండి అబిద్, జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లమల్ల నరసింహ, పీఎం విశ్వకర్మ యోజన జిల్లా కన్వీనర్ సలిగంటి వీరేందర్, జిల్లా నాయకులు పల్స మల్సూర్ గౌడ్, బండపల్లి శ్రీనివాస్, యార్లగడ్డ రామారావు, మండల పార్టీ అధ్యక్షులు తాళ్లపల్లి మధు, కోడి లింగయ్య, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కోసం వెళ్లిన ఆదివాసీ యువతి మృతి

## అనుమానస్పద మృతిపై సమగ్ర విచారణ జరిపి కుటుంబానికి న్యాయం చేయాలి

### బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని తుడుందెబ్బ డిమాండ్



**అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 30 (జనంసాక్షి)** బ్రతుకుదెరువు కోసం హైదరాబాద్‌కు వెళ్లిన ఓ నిరుపేద ఆదివాసీ కుటుంబానికి చెందిన యువతి అనుమానస్పద పరిస్థితుల్లో మృతి చెందడం విషాదాన్ని నింపింది. ములకలపల్లి మండలం చౌటిగూడెం గ్రామానికి చెందిన ఊకే శిరీష (21) మృతిపై సమగ్ర విచారణ జరిపి, ఆమె కుటుంబానికి న్యాయం చేయాలని అన్నపురెడ్డిపల్లి తుడుందెబ్బ మండల అధ్యక్షుడు కుంజా వెంకటేష్ దొర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వివరాల్లోకి వెళితే.. చౌటిగూడెం గ్రామానికి చెందిన నిరుపేద ఆదివాసీ కుటుంబంలో జన్మించిన ఊకే శిరీష, తండ్రి ఊకే బ్రహ్మం మరణించగా, తల్లి ఊకే రామలక్ష్మి సంరక్షణలో పెరిగింది. కుటుంబ ఆర్థిక పరిస్థితులను అధిగమించి, శిరీష కష్టపడి జీఎన్ఎం కోర్సును పూర్తి చేసింది. అనంతరం భద్రాచలం ఐటీడీఏ ద్వారా ఉపాధి అవకాశాన్ని పొందిన ఆమె కుటుంబ పోషణ కోసం హైదరాబాద్‌కు వెళ్లింది. హైదరాబాద్‌లోని తుక్కుగూడ ప్రాంతంలో గల ప్రైమ్ కేర్ సూపర్ స్పెషాలిటీ ప్రైవేట్ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్న శిరీష, విధులు ముగించుకుని తన గదికి వెళ్లిన అనంతరం అనుమానస్పద పరిస్థితుల్లో మృతి చెందడం తీవ్ర విషాదానికి గురిచేసింది. ఈ ఘటనపై తుడుందెబ్బ మండల అధ్యక్షుడు కుంజా వెంకటేష్ దొర తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మారుమూల ప్రాంతానికి చెందిన నిరుపేద ఆదివాసీ కుటుంబంలోని యువతి కష్టపడి చదువుకుని ఉద్యోగం సాధించి కుటుంబానికి అండగా నిలవాలనే ఆశతో హైదరాబాద్‌కు వెళ్లిందని తెలిపారు. అయితే ఆమె అకాల మరణం ఆ కుటుంబాన్ని తీవ్ర విషాదంలోకి నెట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. శిరీష మృతికి సంబంధించిన అన్ని కోణాల్లో సమగ్రంగా విచారణ జరిపి, బాధ్యులుగా తేలిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలిచి పూర్తి న్యాయం చేయాలని కోరారు. "బ్రతుకుదెరువు కోసం నగరానికి వెళ్లిన ఆదివాసీ యువతి తిరిగి కుటుంబం వద్దకు చేరకపోవడం అత్యంత బాధాకరం. ఈ ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి నిజా నిజాలు వెలికి తీయాలి. శిరీష కుటుం బానికి ప్రభుత్వం న్యాయం చేయాలి" అని వెంకటేష్ దొర పేర్కొన్నారు.



## యూనిటీ గోల్డ్ జిమ్ ఆధ్వర్యంలో వెయిట్ లిఫ్టింగ్ పోటీలు..

**కొత్తగూడెం క్రైమ్, ఆగస్టు30 ( జనంసాక్షి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూనిటీ గోల్డ్ జిమ్ నిర్వహించిన జిల్లా స్థాయి బెంచ్ ప్రెస్ జూనియర్స్,మెన్,విమెన్ వివిధ వెయిట్ క్యాటగోరీస్ సంభంచిన పోటీలు పాల్వంచలోని ఇంజనీరింగ్ అసోసియేషన్ హాల్ నందు ఘనంగా ఆదివారం ప్రారంభమయ్యాయి.ఈ పోటీలకు ముఖ్య అతిథిగా జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ యుగంధర్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు.జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పోటీదారులను ఉద్దేశించి ప్రసంగించారు పిల్లల స్థాయి నుండి వ్యాయామం అలవర్చుకుంటే మంచి ఆరోగ్యంతో పాటు మానసికంగా ఉల్లాసంగా చదువుల్లోకూడా చురుకుగా ఉంటారని అన్నారు. భద్రాద్రి జిల్లా పిల్లలు చాలా స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఈవెంట్స్ లో ముందుంటున్నారు వీరికి తోడు జిల్లా యంత్రాగం బాగా సపోర్ట్ చేస్తుంది అని అన్నారు . కొత్తగూడెం ఎం ఎల్ ఏ కొత్తగూడెంలో 20 ఎకరాలు స్పోర్ట్స్ విలేజ్,కె స్ ఎం దగ్గర 60 ఎకరాలు ఏర్పాటు చేయుటకు వ శక్తివంచన లేకుండా మనకోసం ప్రయత్నిస్తున్నారు ఎంఎల్ ఏ కు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో పిల్లలకు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పాల్గొనుటకు పూర్తి ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. ఈ పోటీలకు జిల్లా నాలు మూలలనుండి సుమారు 250 మంది పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో స్టేట్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మల్లేష్,జిల్లా సెక్రటరీ రామ్ రెడ్డి,ట్రెజరర్ భవాని శంకర్,కొత్తగూడెం అధ్యక్షులు ఎర్ర కామేష్,జిల్లా ఒలింపిక్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు వై వెంకటేశ్వర్లు,సీనియర్ క్రీడాకారులు షంషుద్దీన్ నిర్వాహకులు అమీరుద్దీన్ వారి బృందం పాల్గొన్నారు.

# వ్యాసరచన, వక్తృత్వ పోటీల బహుమతుల ప్రధానోత్సవం



**ఖమ్మం కార్పొరేషన్, ఆగస్టు 30 (జనంసాక్షి)** ఆగష్టు 30 స్టూడెంట్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఖమ్మం శాఖ ఆధ్వర్యంలో ఆగష్టు 16 న నిర్వహించిన వ్యాసరచన మరియు మరియు వక్తృత్వ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రధానం ఘనంగా ఖమ్మం శాఖ కార్యాలయం అజీజ్ వీధిలో ఆదివారం నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎస్ ఐ ఓ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి హఫీజ్ హమ్మదుద్దీన్ ప్రసంగిస్తూ విద్యార్థులు కేవలం మార్కులు, ర్యాంకులకే పరిమితం కాకుండా సామాజిక బాధ్యతను ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలి విద్యతో పాటు నైతిక విలువలు నాయకత్వ లక్షణాలు ఉన్నప్పుడే ఉత్తమ సమాజ నిర్మాణం సాధ్యమవుతుందన్నారు అలాగే మరొక అతిథిగా విచ్చేసిన జమాతే ఇస్లామి ఖమ్మం నగర అధ్యక్షులు జైనుల్ పాషా మాట్లాడుతూ విద్యార్థులు చదవడం,రాయడం మరియు మాట్లాడడం వంటి కలలను అభివృద్ధి చేసుకుంటే ఏ రంగంలోనైనా రాణించవచ్చు అని అన్నారు.న్యాయనిర్ణేతగా వ్యవహరించిన విద్యావేత్త మహమ్మద్ రఫీ మాట్లాడుతూ విద్యార్థులు అంది వచ్చిన ప్రతి అవకాశాన్ని వినియోగిస్తూ మంచి నడవడికతో ప్రవర్తనతో భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని సందేశమిచ్చారు. వ్యాసరచన పోటీలలో ప్రథమ బహుమతి టి వర్ధన్ ( ఆక్స్ ఫోర్డ్ స్కూల్) రెండవ బహుమతి పి .అంకిత (ప్రభుత్వ ఉన్నత పాఠశాల రోటరీ నగర్ ) తృతీయ బహుమతి పి . గృహిత్ రాజ్ (వివిసి స్కూల్) కన్సోలేషన్ బహుమతులు రిషిత (న్యూవిజన్ స్కూల్ ) మరియు సారా తెహసిన్ (త్రివేణి స్కూల్) బహుమతులు పొందారు అదేవిధంగా వక్తృత్వ పోటీలలో ప్రథమ బహుమతి వి.లక్ష్మి శ్రీజ (కవితా కాలేజ్ ) ద్వితీయ బహుమతి డి .హరి చరణ్ (త్రివేణి స్కూల్ ) తృతీయ బహుమతి జి సోనాక్షి (త్రివేణి స్కూల్ ) కన్సోలేషన్ బహుమతులు ఎస్ .పార్ధు (వీవీసి) మరియు సమ్రా సరుష్ (ఆక్స్ ఫోర్డ్ స్కూల్) బహుమతులు పొందారు పోటీలలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి 2000 రూపాయలు ,ద్వితీయ బహుమతి 1500 రూపాయలు ,తృతీయ బహుమతి 1000 రూపాయలు మరియు రెండు కన్సోలేషన్ బహుమతులుగా 500 రూపాయలు నగదు బహుమతులు ఇవ్వడం జరిగిందని, ఎస్ ఐ ఓ ఖమ్మం శాఖ అధ్యక్షుడు మతీన్ తెలిపారు. పోటీల నిర్వహణకు సహకరించిన పాఠశాలల యాజమాన్యాలు ,న్యాయ నిర్ణేతలకు ,ఉపాధ్యాయులకు మరియు తల్లిదండ్రులకు ఎస్ఐఓ ఖమ్మం జిల్లా శాఖ కృతజ్ఞతలు తెలిపింది .ఈ కార్యక్రమంలో ఎస్ ఐ ఓ ఖమ్మం ప్రతినిధులు అతీఖ్,అసీల్,కమ్రాన్ అనస్ ఏజాజ్ ,షోయిబ్ ,అయ్యూబ్, ఫర్హాన్ రయ్యాన్ మరియు విద్యావేత్తలు ,విద్యార్థులు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హాలియా క్లబ్ అధ్యక్షుడు సేవలు చిరస్మరణీయము

### డాక్టర్ ఎం అలీ ఖాన్



**హాలియా జనంసాక్షి ఆగస్టు 30** హాలియా క్లబ్ అధ్యక్షుడు పోట్టుముత్తు వెంకటేష్ సేవలు చిరస్పర్నియమని డాక్టర్ ఎం అలీఖాన్ అన్నారు. ఆదివారం శ్రీ శ్లోకా స్కూల్లో ఏర్పాటుచేసిన అమీర్ అలీ ఫౌండేషన్ ద్వారా ఉత్తమ సేవలు అందించిన వారికి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హాలియా క్లబ్ సభ్యులు యువతమత్తు పదార్థాలు. బెట్టింగులపై అవగాహన కల్పిస్తూప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. హాలియా క్లబ్ వారు వేసవికాలంలో. మజ్జిగ. రాగి జావా అల్పాహారము. త్రాగునీరు మధ్యాహ్న అన్న ప్రసాద వితరణ కొనసాగించడం హర్షని యమన్నారు. ముందు ముందు మరిన్ని సేవలు అందించాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మజాహ ర్ మైనుద్దీన్ . అనారుద్దీన్. హాలియా పట్టణ ఆర్య సంఘ అధ్యక్షులు మంచుకొండ ప్రభాకర్ నాగరాజు ఉదయ్ సతీషు మహేష్ అరవిందు తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య



**కల్లూరు ఆగస్టు30 (జనం సాక్షి)** మండల పరిధి తాళ్లూరు వెంకటాపురం గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ నాయుడు వెంకటకృష్ణ, వెంకట్రావమ్మ దంపతుల కుమార్తె లక్ష్మీ ప్రసన్న వివాహ వేడుక ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు వెంకట వీరయ్య, కల్లూరు మండలం మాజీ జెడ్పిటిసి కట్టాఅజయ్ కుమార్, పోచారం సర్పంచ్ కట్టా దనమ్మ దంపతులు, సొసైటీ అధ్యక్షులు నర్వనేని పెద్ద అంజయ్య , చింతలపూడి బారిష్టర్ పలువురు బి ఆర్ ఎస్ నాయకులతో కలిసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

# అంతర్జాతీయ మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో అబ్దుల్ నుమాన్‌కు రెండు స్వర్ణ పతకాలు

## అద్భుత ప్రదర్శనకు 'ఉత్తమ ప్రతిభ పురస్కారం'



**కొత్తగూడెం క్రైమ్, ఆగస్టు 30 (జనంసాక్షి):** హైదరాబాద్‌లోని కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఆదివారం జరిగిన అంతర్జాతీయ ఓపెన్ అన్ని రకాల మార్షల్ ఆర్ట్స్, కుంగ్‌ఫూ, కరాటే, తైక్వాండో ఛాంపియన్‌షిప్–2026లో పాల్వంచకు చెందిన బాల క్రీడాకారుడు అబ్దుల్ నుమాన్ అద్భుత ప్రతిభ కనబరిచాడు.పాల్వంచలోని నవోదయ కరాటే ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన అబ్దుల్ నుమాన్ మాస్టర్ రాంబాబు శిక్షణలో ఈ అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్నాడు. ఈ పోటీల్లో కటా, ఆయుధ కటా విభాగాల్లో పోటీపడి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రెండు స్వర్ణ పతకాలను సాధించాడు. అంతేకాకుండా పోటీల్లో అబ్దుల్ నుమాన్ ప్రదర్శించిన అద్భుత ప్రతిభను గుర్తించిన నిర్వాహకులు ఆయనకు 'ఉత్తమ ప్రతిభ పురస్కారం'ను కూడా అందజేశారు.చిన్న వయసులోనే అంతర్జాతీయ వేదికపై రెండు స్వర్ణ పతకాలు సాధించడంతో పాటు ఉత్తమ ప్రతిభ పురస్కారం అందుకోవడం పట్ల నవోదయ కరాటే ఇన్‌స్టిట్యూట్ మాస్టర్ రాంబాబు, తల్లిదండ్రులు, పాల్వంచ క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేశారు.అబ్దుల్ నుమాన్ భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని పాల్వంచకు, తెలంగాణకు, దేశానికి మరింత పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

**అబ్దుల్ నుమాన్ విజయాలు**

**కటా విభాగం - స్వర్ణ పతకం**

**ఆయుధ కటా విభాగం - స్వర్ణ పతకం**

**ఉత్తమ ప్రతిభ పురస్కారం**



## 38 ఏళ్ల సేవకు సెల్యూట్...

మారుమూల గ్రామంలో జన్మించి.. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుని.. ప్రభుత్వ ఉద్యోగంలో అడుగుపెట్టి.. అంచెలంచెలుగా ఎదుగుతూ జాయింట్ రిజిస్ట్రార్, జిల్లా సహకార అధికారిగా సేవలందించడం పత్యా నాయక్ జీవిత ప్రస్థానంలోని ప్రత్యేకత. ఉద్యోగం ఒక బాధ్యత.. ప్రజాసేవ ఒక అవకాశం.. నిజాయితీతో పనిచేయడం ఒక విలువ అనే భావనతో సాగిన ఆయన ప్రస్థానం.. నేటి తరానికి ఒక సందేశం. ఆగస్టు 31తో ఆయన అధికారిక ఉద్యోగ జీవితానికి తెరపడుతున్నా.. ఆయనతో కలిసి పనిచేసినవారి జ్ఞాపకాల్లో, ఆయన అందించిన సేవల్లో మాత్రం ఆయన ప్రయాణం కొనసాగుతూనే ఉంటుంది. 38 ఏళ్ల సుదీర్ఘ ప్రభుత్వ సేవకు హృదయపూర్వక సెల్యూట్. ఉద్యోగ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా, ఆరోగ్యంగా, ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని కోరుకుంటూ జనంసాక్షి తరపున యం.పత్యా నాయక్‌కు హృదయపూర్వక పదవీ విరమణ శుభాకాంక్షలు..!





# ఆయనొక అధికారి మాత్రమే కాదు.. ఒక మార్గదర్శి

## 38 ఏళ్ల సుదీర్ఘ ప్రభుత్వ సేవకు ఎం.పత్యానాయక్ వీడ్కోలు

- జూనియర్ ఇన్‌స్పెక్టర్‌గా మొదలైన ప్రస్థానం
- జాయింట్ రిజిస్ట్రార్, జిల్లా సహకార అధికారిగా ముగింపు
- ప్రజలకు సుపరిచితులుగా చెరగని ముద్రవేసిన ఎంపీఎన్

కొన్ని ఉద్యోగ ప్రస్థానాలు కేవలం పదవులు, పదోన్నతులు, పోస్టింగ్‌లతో కొలవలేం. బాధ్యత పట్ల నిబద్ధత, విధి పట్ల అంకితభావం, తనతో పనిచేసే వారిపట్ల ఆత్మీయత.. ఇవే ఒక అధికారికి అసలైన గుర్తింపును తీసుకొస్తాయి. అలాంటి అరుదైన అధికారుల్లో యం.పత్యా నాయక్ ఒకరు. దాదాపు 38 ఏళ్ల సుదీర్ఘ ప్రభుత్వ సేవలో జూనియర్ ఇన్‌స్పెక్టర్ స్థాయి నుంచి ఐదు పదోన్నతులు పొందుతూ నల్లగొండ జాయింట్ రిజిస్ట్రార్/జిల్లా సహకార అధికారిగా బాధ్యతలు నిర్వహించిన ఆయన.. ఆగస్టు 31, 2026న ఉద్యోగ విరమణ చేయనున్నారు. ప్రభుత్వ సేవలో ఆయన సాగించిన ప్రస్థానం ఎంతోమందికి ఆదర్శంగా నిలిచింది.

నల్లగొండ ప్రతినిధి, ఆగస్టు 30 (జనంసాక్షి):

**మారుమూల గ్రామం నుంచి ప్రభుత్వ ఉన్నతాధికారి వరకు..**

యం. పత్యా నాయక్ 1965 ఆగస్టు 20న ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా, ప్రస్తుత నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలంలోని మారుమూల గ్రామమైన రంగాపురంలో చంద్య నాయక్, ద్వాలి బాయి దంపతులకు జన్మించారు. ముగ్గురు అక్కలు, ఒక అన్న తర్వాత కుటుంబంలో అందరికంటే చిన్నవారైన పత్యా నాయక్ చిన్ననాటి నుంచే క్రమశిక్షణ, పట్టుదలతో ఎదిగారు. 1988లో పద్మను వివాహం చేసుకున్నారు. ఆమె జీవిత భాగస్వామిగా ఇంట్లో అడుగుపెట్టిన ఏడాదిలోపే పత్యా నాయక్‌కు ప్రభుత్వ ఉద్యోగం రావడం కుటుంబంలో ప్రత్యేకమైన సందర్భంగా నిలిచింది. వారికి ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు శ్రీకాంత్ బెంగళూరులో కాగ్నిజెంట్ సంస్థలో సీఈఓగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. పెద్ద కోడలు జ్యోతి సాఫ్ట్‌వేర్ రంగంలో పనిచేస్తున్నారు. రెండో కుమారుడు వరుణ్ పాండే లండన్‌లో ఎంబీఏ పూర్తి చేసి సాఫ్ట్‌వేర్ రంగంలో ఉద్యోగం చేస్తున్నారు.

**ప్రభుత్వ విద్యే పునాది..:** పత్యా నాయక్ విద్యాభ్యాసం పూర్తిగా ప్రభుత్వ విద్యాసంస్థల్లోనే సాగింది. ప్రభుత్వ పాఠశాలలో ప్రాథమిక, పాఠశాల విద్యను పూర్తి చేసి, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ చదివారు. అనంతరం ఉస్మానియా విశ్వవిద్యాలయంలో డిగ్రీ, పీజీ విద్యను అభ్యసించారు. విద్యతో పాటు అనుభవం, జ్ఞానం, నైపుణ్యాలను పెంపొందించు కుంటూ.. భవిష్యత్‌లో సమర్థవంతమైన అధికారిగా ఎదగడానికి అవసరమైన పునాదిని విద్యార్థి దశలోనే వేసుకున్నారు. 1989లో ఏపీపీఎస్సీ ద్వారా గ్రూప్–3లో ఎంపికై, సహకార శాఖలో జూనియర్ ఇన్‌స్పెక్టర్‌గా ప్రభుత్వ సేవలోకి ప్రవేశించారు. అక్కడి నుంచి ప్రారంభమైన ఆయన ప్రస్థానం సాధారణ ఉద్యోగ ప్రయాణంగా సాగలేదు. ఏ బాధ్యత అప్పగించినా దానిని అంకితభావంతో స్వీకరిస్తూ, ప్రతి పోస్టింగ్‌లో తనదైన ముద్ర వేస్తూ క్రమంగా ఉన్నత పదవులను అధిరోహించారు. జూనియర్ ఇన్‌స్పెక్టర్‌గా 1996 వరకు పనిచేశారు. అనంతరం పదోన్నతిపై సీనియర్ ఇన్‌స్పెక్టర్‌గా సుమారు నాలుగేళ్లు సేవలందించారు. 1999లో అసిస్టెంట్ రిజిస్ట్రార్‌గా పదోన్నతి పొందారు. ఆ తర్వాత 2001 నుంచి 2005 వరకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అడ్మినిస్ట్రేషన్ అధికారిగా కీలక బాధ్యతలు నిర్వహించారు. తదుపరి డిప్యూటీ రిజిస్ట్రార్‌గా 2016లో పదోన్నతి పొంది, 2021 వరకు ఆ హోదాలో సేవలందించారు. అనంతరం నల్లగొండ జిల్లా జాయింట్ రిజిస్ట్రార్‌గా, జిల్లా సహకార అధికారిగా బాధ్యతలు స్వీకరించి, నేటి వరకు అదే హోదాలో ప్రజలకు, ప్రభుత్వానికి సేవలందించారు.



**పదవి మారింది.. కానీ నిబద్ధత మారలేదు**

పత్యానాయక్‌ను దగ్గరగా చూసిన సహచరులు, కలిసి పనిచేసిన సిబ్బంది చెప్పేమాట ఒక్కటే.. "పదవి మారినా బాధ్యత పట్ల ఆయన నిబద్ధత మారలేదు. స్థలం మారినా పనిపట్ల అంకితభావం మారలేదు. బాధ్యతలు పెరిగినా క్రమశిక్షణ మాత్రం ఎప్పుడూ తగ్గలేదు." అందుకే ఆయనను కేవలం ఒక అధికారిగా కాకుండా ఒక మార్గదర్శిగా సహచరులు గుర్తుచేసు కుంటున్నారు. సిబ్బందికి ఏదైనా సమస్య ఎదురైతే పరిష్కార మార్గం చూపడం.. తప్పు జరిగితే సరిదిద్దడం.. మంచిపని చేసినప్పుడు ప్రోత్స హించడం.. అవసరమైనప్పుడు సలహా ఇవ్వడం.. తన అనుభవాన్ని ఇతరులతో పంచుకోవడం.. ఇవన్నీ ఆయన వ్యక్తిత్వంలో భాగమని సహచరులు చెబుతున్నారు. 'ఆయనతో పనిచేసిన అనుభవం మా ఉద్యోగ జీవితంలో ఒక పాఠం. అధికారి అంటే కేవలం ఆదేశాలు ఇచ్చే వ్యక్తి కాదు.. అవసరమైనప్పుడు అండగా నిలబడి, ముందుకు నడిపించే వ్యక్తి అని ఆయన నిరూపించారు' అని ఆయనతో పనిచేసిన ఉద్యోగులు, ఆత్మీయులు గుర్తుచేసుకుంటున్నారు.

**ఐదు పదోన్నతులు.. ఒక్కటే లక్ష్యం**

జూనియర్ ఇన్‌స్పెక్టర్ స్థాయి నుంచి ప్రారంభమైన ఆయన ఉద్యోగ ప్రస్థానంలో ఐదు పదోన్నతులు పొందడం విశేషం. వివిధ హోదాల్లో పనిచేస్తూ దాదాపు నాలుగు దశాబ్దాలపాటు సహకార శాఖకు తన సేవలను అందించారు. ఈ సుదీర్ఘ ప్రయాణంలో అనేక సవాళ్లు ఎదురైనా.. పోస్టింగ్ ఎక్కడైనా, బాధ్యత ఏదైనా తన విధి పట్ల నిబద్ధతను మాత్రం ఎప్పుడూ విడిచిపెట్టలేదు. తన సేవలకు గుర్తింపుగా వివిధ సందర్భాల్లో జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, ఇతర ప్రముఖుల చేతుల మీదుగా అవార్డులు, ప్రశంసా పత్రాలు, సన్మానాలు అందుకున్నారు.

# ఉచిత కరెంటుపై నర్సరీ వ్యాపారుల కన్నం!

- వ్యవసాయ కనెక్షన్లతో వాణిజ్య నర్సరీల నిర్వహణ
- కమర్షియల్ కనెక్షన్లు లేకుండానే లక్షల్లో దందా..
- విద్యుత్ శాఖ ఆదాయానికి గండి
- లో-వోల్టేజీతో సాగునీటి మోటార్లు మొరాయిస్తున్నాయని రైతుల ఆవేదన







**కామేపల్లి, ఆగస్టు 30 (జనంసాక్షి):** అన్నదాతల సాగునీటి అవసరాల కోసం ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న వ్యవసాయ విద్యుత్ కొందరు నర్సరీ నిర్వాహకులకు అక్రమ ఆదాయ వనరుగా మారిందనే ఆరోపణలు కామేపల్లి మండలంలో వినిపిస్తున్నాయి. రైతుల వ్యవసాయ కనెక్షన్లను వాణిజ్య అవసరాలకు వినియోగిస్తూ మిర్చి నర్సరీలు నిర్వహిస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు, స్థానికులు ఆరోపిస్తున్నారు. దీంతో ఒకవైపు విద్యుత్ శాఖ ఆదాయానికి గండి పడుతుండగా, మరోవైపు వ్యవసాయ మోటార్లకు లో-వోల్టేజీ సమస్య తలెత్తి రైతులు ఇబ్బందులు పడుతున్నారని వారు వాపోతున్నారు.

**అక్రమ విద్యుత్ వినియోగమే జోరు.. శాఖ ఆదాయానికి గండి**

మండలంలోని వివిధ గ్రామాల్లో పదుల సంఖ్యలో మిర్చి నర్సరీలు కొనసాగుతున్నాయి. నిబంధనల ప్రకారం వాణిజ్య కార్యకలాపాలు నిర్వహించే నర్సరీలకు కమర్షియల్ విద్యుత్ కనెక్షన్ తీసుకుని, వినియోగించిన విద్యుత్‌కు అనుగుణంగా బిల్లులు చెల్లించాల్సి ఉంటుంది. అయితే కొన్ని నర్సరీల నిర్వాహకులు సమీపంలోని వ్యవసాయ బావులు, బోరు కనెక్షన్ల నుంచి విద్యుత్ సరఫరా తీసుకుని భారీ సామర్థ్యం గల మోటార్లను వినియోగిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. నర్సరీల్లో మొక్కల పెంపకం కోసం షేడ్‌నెట్ల కింద రాత్రి వేళల్లో లైట్లు, స్ప్రింక్లర్లు, డ్రిప్ వ్యవస్థలు తదితర విద్యుత్ పరికరాలను వినియోగిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. వ్యవసాయ విద్యుత్‌ను వాణిజ్య అవసరాలకు వినియోగించడం వల్ల విద్యుత్ సంస్థకు రావాల్సిన ఆదాయానికి గండి పడుతోందని పేర్కొంటున్నారు.

**భారీ మోటార్లతో లో-వోల్టేజీ తిప్పలు**

నర్సరీల్లో భారీ సామర్థ్యం గల మోటార్లు, ఇతర విద్యుత్ పరికరాలను అధికంగా వినియోగించడం వల్ల స్థానిక ట్రాన్స్‌ఫార్మర్లపై అదనపు భారం పడుతోందని రైతులు అంటున్నారు. దీంతో చుట్టుపక్కల వ్యవసాయ బోర్లకు లో-వోల్టేజీ సమస్య ఏర్పడుతోందని వాపోతున్నారు. సమయానికి నీరు అందక పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడుతోందని, తరచూ ఫ్యూజులు, జంపర్లు కాలిపోవడంతోపాటు ట్రాన్స్‌ఫార్మర్లలో సమస్యలు తలెత్తుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనివల్ల పంటల సాగుకు ఆటంకం కలుగుతోందని చెబుతున్నారు.

**పర్యవేక్షణ ఎక్కడ?**

వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల దుర్వినియోగంపై విద్యుత్ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో సమగ్ర తనిఖీలు నిర్వహించాలని రైతులు కోరుతున్నారు. మండలంలో వాణిజ్య కార్యకలాపాలు నిర్వహిస్తున్న నర్సరీలకు కమర్షియల్ కనెక్షన్లు ఉన్నాయా? లేక వ్యవసాయ కనెక్షన్లను వినియోగిస్తున్నారా? అనే అంశంపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. జిల్లా స్థాయి అధికారులు స్పందించి అక్రమ విద్యుత్ వినియోగాన్ని అరికట్టడంతోపాటు రైతులకు ఎదురవుతున్న లో-వోల్టేజీ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.



**'పలుమార్లు నోటీసులు ఇచ్చాం..**

స్పందన లేదు'మిర్చి నర్సరీల్లో విద్యుత్ వినియోగంపై మండల విద్యుత్ శాఖ ఏఈని వివరణ కోరగా, మండలంలోని పలు నర్సరీ నిర్వాహకులకు గతంలోనే పలుమార్లు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. నర్సరీల నిర్వహణకు కమర్షియల్ విద్యుత్ కనెక్షన్లు తీసుకోవాలని సూచించినప్పటికీ నిర్వాహకుల నుంచి స్పందన రాలేదని పేర్కొన్నారు. అయితే నోటీసులు జారీ చేసిన తర్వాత కూడా నిబంధనల ఉల్లంఘన కొనసాగుతుంటే తదుపరి చర్యలు ఏమిటనే దానిపై విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు స్పష్టత ఇవ్వాల్సి ఉంది. వ్యవసాయ అవసరాల కోసం ఉచితంగా అందిస్తున్న విద్యుత్ దుర్వినియోగం కాకుండా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## బాసిత్ నగర్ లో అధ్వానంగా మారిన ప్రధాన రహదారి

### సిపిఎం పార్టీ మండల కన్వీనర్ బాధాత్ శీను డిమాండ్



**కామేపల్లి,ఆగస్టు 30(జనం సాక్షి):** కామేపల్లి మండల పరిధిలోని బాసిత్ నగర్ గ్రామపంచాయతీ నడిబొడ్డున ఉన్న ప్రధాన రహదారి పొలం మడిని మార్చినట్టు తలపిస్తూ తీవ్ర అధ్వానంగా తయారైందని, గ్రామ ప్రజలు అగ్రోషానికి గురి అవుతున్నారు ఇక్కడ మండల అధికారులు గ్రామ సర్పంచ్.ఉన్నట్టా లేనట్టా గ్రామపంచాయతీ ఆధీనంలో ఉన్న ప్రధాన రహదారి కంటికి కనిపించడం లేదా.మండల పంచాయతీ అధికారి పరివేక్షణ ఎక్కడ.అలాగే గ్రామ సెక్రటరీ ఉన్నాడా. బాసిత్ నగర్ గ్రామానికి ఇంకైనా పట్టించుకోండి మహాప్రభు అని ప్రజలు వాపోతున్నారు. ఇంకనైనా జిల్లా మండల అధికారులు వెంటనే స్పందించి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించాలని సీపీఎం మండల కమిటీ కన్వీనర్ బాదావత్ శ్రీను డిమాండ్ చేశారు.ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు రహదారి అంతా బురదమయంగా మారిపోవడంతో గ్రామ ప్రజలు, వాహనదారులు రాకపోకలు సాగించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా గ్రామపంచాయతీ కార్యదర్శి,పాలక మండలి ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి రహదారి పునర్నిర్మాణానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.?రోడ్డు సమస్యను శాశ్వతంగా పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తే గ్రామ ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున దీక్షలు, ఆందోళన కార్యక్రమాలు చేపడతామని బాదావత్ శ్రీను హెచ్చరించారు. ప్రజా సమస్యలను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు వెంటనే పనులు ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ విజ్ఞప్తి చేశారు.

## ఖమ్మం జిల్లా హిందీ సబ్జెక్ట్ ఫోరం ఆవిర్భావం

### అధ్యక్షుడిగా మహమ్మద్ మక్సూద్ అలీ, ప్రధాన కార్యదర్శిగా గద్దపాటి శ్రీనివాస్



**ఖమ్మం, (జనంసాక్షి) :** ఖమ్మం జిల్లా హిందీ సబ్జెక్ట్ ఫోరం ఆవిర్భావ కార్య క్రమం ఘనంగా జరిగింది. ఖమ్మంలోని రిక్కాబజార్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా హిందీ ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఏర్పడిన జిల్లా హిందీ సబ్జెక్ట్ ఫోరం అధ్యక్షుడిగా మహమ్మద్ మక్సూద్ అలీ, ప్రధాన కార్యదర్శిగా గద్దపాటి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఎన్నికల ప్రక్రియను గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సునీత, లాల్ మహమ్మద్ సమన్వయం చేశారు. జిల్లా విద్యాశాఖకు అనుబంధంగా హిందీ సబ్జెక్టు అభివృద్ధికి నిర్వహించే వివిధ కార్యక్రమాల్లో ఫోరం భాగస్వామిగా ఉంటుందని నూతన అధ్యక్షుడు మహమ్మద్ మక్సూద్ అలీ తెలిపారు. నూతన ప్రశ్నపత్రాల రూపకల్పనతో పాటు నూతనంగా బాధ్యతలు చేపట్టే ఉపాధ్యాయులకు శిక్షణ అందించడంలోనూ ఫోరం సమన్వయకర్తగా పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలకు కన్వీనర్లను కూడా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ధనరాజ్, పెదపాక వెంకటేశ్వర్లు, షాబుద్దీన్, చెరుకుపల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మాది చేతల ప్రభుత్వం.. అదే కాంగ్రెస్ ప్రభుత్వ పాలన

### గ్రామాల్లోకి వెళ్లి అభివృద్ధిపై ప్రజలను అడిగి తెలుసుకోండి: ఎమ్మెల్యే జారే

**చంద్రుగొండ, ఆగస్టు 30 (జనంసాక్షి):** “మాది మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వం. అదే కాంగ్రెస్ ప్రభుత్వ పాలన. గ్రామాల్లోకి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలను అడిగి తెలుసుకోండి” అని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. చంద్రుగొండ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పాలన, అభివృద్ధిపై ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ నాయకులు ఇటీవల చేస్తున్న ఆరోపణలను ఆయన తిప్పికొట్టారు. గత ప్రభుత్వ పాలనతో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనను ప్రజలే బేరీజు వేసుకోవాలని సూచించారు.రాష్ట్రవ్యాప్తంగా రైతులకు అండగా నిలుస్తూ రైతుబంధు ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నామని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన వంటి అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. రైతుల ఆయకట్టుకు నీరు అందించే దిశగా సీతారామ ప్రాజెక్టు ద్వారా నీటి సరఫరాకు చర్యలు తీసుకుంటున్నామని, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం, బడుగు బలహీన వర్గాలకు సన్నబియ్యం పంపిణీ చేయడం వంటి కార్యక్రమాలు అభివృద్ధిలో భాగం కాదా అని ప్రశ్నించారు.అర్హులైన పేదలకు రాష్ట్రవ్యాప్తంగా పెద్ద సంఖ్యలో ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తూ వారి సొంతింటి కలను నెరవేరుస్తున్నామని పేర్కొన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేస్తూనే మరిన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టే విధంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.అశ్వారావుపేట నియోజకవర్గంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనతో పోలిస్తే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన, సీసీ రోడ్ల నిర్మాణం, పాఠశాలలకు ప్రహరీ గోడల నిర్మాణం వంటి పనులు విస్తృతంగా చేపడుతున్నామని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు ఉచితంగా పుస్తకాలు, దుస్తులు అందిస్తూ విద్యారంగానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు.అనంతరం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, భోజ్య నాయక్, తుమ్మలపల్లి సురేష్, బొర్రా సురేష్, ఫజల్ భక్ష్, ఇస్లావత్ కృష్ణవేణి, మాలోత్ గోపాల్, కేశబోయిన నరసింహారావు, చిన్నంశెట్టి మహేష్, ఇమ్రాన్, సంక శంకర్, బుంగ శ్రీను, చాపల మడుగు లక్ష్మణ్, కిరణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రైతులు, మహిళలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన అజెండా

**రూ.131.61 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన డిప్యూటీ సీఎం**



**ఖమ్మం / మధిర, ఆగస్టు -30 ( జనంసాక్షి)**

దశాబ్దాల పాటు పోరాడి సాధించుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తున్నదని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మధిర నియోజకవర్గంలోని చింతకాని, బోనకల్ మండలాల్లో ప్రజలకు అవసరమైన రహదారులు, అంతర్గత సీసీ రోడ్లు, డ్రైనేజీలు, విద్య, వ్యవసాయ రంగాలకు సంబంధించిన పలు అభివృద్ధి పనులకు ఆదివారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.

చింతకాని మండలంలోని కొదుమూరు ఎస్సీ కాలనీలో రూ.66 లక్షలతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి, లచ్చగూడెంలో రూ.29 కోట్లతో నూతన ప్రభుత్వ నర్సింగ్ కళాశాల నిర్మాణానికి, రూ.1.75 కోట్లతో లచ్చగూడెం ?నేరడ పీఆర్ రహదారి వరకు చింతకాని- వందనం ఆర్అండ్బీ రహదారి నుంచి బీటీ రోడ్డు నిర్మాణానికి, రూ.7 కోట్లతో లచ్చగూడెం? అనంతారం బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు చింతకాని గ్రామంలోని ఎస్సీ కాలనీలో రూ.44 లక్షలతో, నాగిలిగొండ ఎస్సీ కాలనీలో రూ.85 లక్షలతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి, నాగిలిగొండ నుంచి తూటికుంట్ల వరకు రూ.5.25 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు.బోనకల్ మండలంలోని నారాయణపురం ఎస్సీ కాలనీలో రూ.63 లక్షలతో అంతర్గత సీసీ రోడ్డు, డ్రైనేజీల నిర్మాణానికి, రూ.1 కోటితో ఎస్సీ కాలనీలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి, రాయన్నపేట ఎస్సీ కాలనీలో రూ.19 లక్షలతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు.

నారాయణపురంలో రూ.80.84 లక్షలతో నిర్మించిన 1,000 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన పీఏసీఎస్ గోదాంను, మోటమర్రిలో రూ.24.50 లక్షలతో నిర్మించిన 300 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన పీఏసీఎస్ గోదాంను డిప్యూటీ సీఎం ప్రారంభించారు.

అదేవిధంగా కలకోట - రాపల్లి-గన్నవరం-ముసలిమడుగు-లక్ష్మీపురం రహదారిని రూ.57 కోట్లతో కిలోమీటర్ 0/0 నుంచి 20/0 వరకు వెడల్పు చేసి పటిష్టం చేసే పనులకు, బ్రాహ్మణపల్లి?గన్నవరం మీదుగా రాపల్లి వరకు ఉన్న పీడబ్ల్యూడీ రహదారిని రూ.26 కోట్లతో కిలోమీటర్ 0/0 నుంచి 8/0 వరకు వెడల్పు చేసి పటిష్టం చేసే పనులకు శంకుస్థాపనలు చేశారు. రాపల్లిలో రూ.20 లక్షలతో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు కూడా డిప్యూటీ సీఎం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ నేటి ప్రజా ప్రభుత్వ పాలనలో ప్రజా సంక్షేమం కోసం అనేకకార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు.

రాష్ట్రంలోని కోటి 6 లక్షల కుటుంబాలకు తెల్ల రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, 53 లక్షల కుటుంబాలకు గృహజ్యోతి పథకం క్రింద నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని చెప్పారు. మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని, ఆరోగ్యశ్రీ పరిధిని రూ.10 లక్షలకు పెంచామని తెలిపారు.ఇండ్లు లేని నిరుపేదలకు ఒక్కొక్క ఇంటికి రూ.5 లక్షల చొప్పున ఇప్పటి వరకు 7 లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తున్నామని అన్నారు.నిరుద్యోగ యువత కోసం తొలి ఏడాదిలో 70 వేలకు పైగా నియామక పత్రాలు పంపిణీ చేశామని, ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఖాళీలను భర్తీ చేసేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. రైతు భరోసా క్రింద రికార్డు సమయంలో రూ.9 వేల కోట్ల పెట్టుబడి సహాయాన్ని కేవలం 9 రోజుల్లో రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేశామని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెలా మొదటి తేదీనే జీతాలు చెల్లిస్తున్నామని తెలిపారు.

గత ప్రభుత్వం పెట్టిన వేల కోట్ల రూపాయల పెండింగ్ బిల్లులను క్లియర్ చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వ



పాఠశాలల్లో చదువుతున్న 27 లక్షల మంది పేద విద్యార్థులకు అల్పాహార పథకాన్ని ప్రారంభించామని, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని విస్తరించామని చెప్పారు.

**విద్యా వ్యవస్థ ప్రక్షాళనకు చర్యలు:**

విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేస్తూ 100 ఇంటిగ్రేటెడ్ గురుకులాలను మంజూరు చేశామని డిప్యూటీ సీఎం తెలిపారు. ఒక్కో ఇంటిగ్రేటెడ్ గురుకులాన్ని రూ.200 కోట్ల నిధులతో 25 ఎకరాల విస్తీర్ణంలో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిస్తున్నా మని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓసీ విద్యార్థులు చిన్ననాటి నుంచే ఒకే కుటుంబంలా కలిసి చదువుకునేలా ఈ పాఠశాలలను నిర్మిస్తున్నామని, తద్వారా సామాజిక మార్పుకు నాంది పలుకుతున్నా మని తెలిపారు. తెలంగాణలో మరో 100 తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను మంజూరు చేశామని అన్నారు. గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులకు మెస్ చార్జీలను 40 శాతం, కాస్మొటిక్ చార్జీలను 200 శాతం పెంచామని తెలిపారు.

**రోడ్లు, నీటిపారుదల, వైద్య రంగాలకు భారీగా నిధులు**

రాష్ట్రంలోని రహదారి నెట్‌వర్క్‌ను బలోపేతం చేసేందుకు రూ.90 వేల కోట్లతో పలు ప్రణాళికలను అమలు చేస్తున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణ పనులకు మరో రూ.30 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని చెప్పారు. పెండింగ్‌లో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఎస్ఎల్బీసీ టన్నెల్ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, నీటిపారుదల ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు అవసరమైన భూసేకరణను పూర్తిచేయడానికి భారీ ఎత్తున నిధులు విడుదల చేస్తున్నామని తెలిపారు.ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించేందుకు అత్యాధునిక ఆసుపత్రులను అందుబాటులోకి తీసుకొస్తున్నామని, అదనంగా 14 వేల పడకలను ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తున్నామని తెలిపారు.

**మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు.. ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ బీమా**

మహిళా సంఘాలకు ప్రతి సంవత్సరం రూ.20 వేల కోట్ల బ్యాంక్ లింకేజీ రుణాలను వడ్డీ లేకుండా అందిస్తున్నామని డిప్యూటీ సీఎం అన్నారు. వడ్డీ లేని రుణాల పరిమితి ని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు ప్రభుత్వం పెంచిందని తెలిపారు.రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ బీమా పథకం క్రింద రూ.5 లక్షల బీమా సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోందని అన్నారు. దేశంలో మరేరాష్ట్రంలో లేని విధంగా ఈ పథకాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు.ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు వ్యతిరేకంగా కొంతమంది రాజకీయ వ్యక్తులు కృషి చేస్తున్నారని, వారి వలలో ప్రజలు పడవద్దని డిప్యూటీ సీఎం సూచించారు.2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేస్తామని,అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన అజెండా అని, రైతులు, మహిళలు, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం పనిచేస్తోందని డిప్యూటీ సీఎం తెలిపారు.2047 నాటికి తెలంగాణ రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేసేందుకు బాటలు వేస్తున్నామని అన్నారు. ప్రపంచంలో అభివృద్ధి చెందిన జపాన్, కొరియా వంటి దేశాలతో తెలంగాణ పోటీ పడే విధంగా రాష్ట్రాన్ని నిలిపేందుకు ముఖ్యమంత్రి నాయకత్వంలో క్యాబినెట్, ప్రజాప్రతినిధులు, అధికారులు సమష్టిగా కృషి చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్,సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గ ప్రసాద్, విద్యుత్ శాఖ సీఈ అశోక్, ఎస్ఈ శ్రీనివాస చారి, ఆర్అండ్బీ ఎస్ఈ యుగంధర్ రావు, పీఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, సీపీఓ శ్రీనివాస్, హౌజింగ్ పీడీ శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కారుమంచి సేవలు సమాజానికి ఎంతో విలువైనవి: ఏలూరి శ్రీనివాసరావు

**ఖమ్మం, ఆగస్టు 30, (జనంసాక్షి) :**

రెవెన్యూ శాఖలో మూడు దశాబ్దాల పాటు వివిధ హోదాల్లో పనిచేసి ప్రజలకు, అధికారులకు, ఉద్యోగులకు అందించిన కారుమంచి శ్రీనివాస్ సేవలు సమాజానికి ఎంతో విలువైనవని టీజీఓ రాష్ట్ర అధ్యక్షుడు, టీజీఈ జేఏసీ సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు అన్నారు. ఖమ్మం కలెక్టరేట్‌లోని ఐడీఓసీ కార్యాలయ సముదాయంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న కారుమంచి శ్రీనివాస్ ఉద్యోగ విరమణ సందర్భంగా ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తంబారి సునీల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్, ఐఏఎస్, ఏలూరి శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. నేలకొండపల్లి మండలం ముజ్జిగూడెం గ్రామానికి చెందిన కారుమంచి శ్రీనివాస్ రెవెన్యూ శాఖలో వివిధ హోదాల్లో బాధ్యతలు నిర్వర్తించారని తెలిపారు. తహసీల్దార్‌గా పనిచేసిన సమయంలో అనేక మంది కలెక్టర్ల ప్రశంసలు పొందారని పేర్కొన్నారు. సున్నితమైన స్వభావం, సమస్యలను పరిష్కరించే నైపుణ్యం, అందరితో సౌమ్యంగా వ్యవహరించే తత్వం ఆయన ప్రత్యేకతలని అన్నారు. కలెక్టరేట్‌లో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం కార్యాలయ పరిపాలనను ఎంతో చాకచక్యంగా నిర్వహించారని తెలిపారు. ఉద్యోగులు, అధికారులు, ఉద్యోగ సంఘాల నాయకులు, సామాన్య ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ కలెక్టరేట్ పరిపాలన సజావుగా సాగేందుకు ఆయన చేసిన సేవలు అభినందనీయమని అన్నారు. ప్రజలకు సేవ చేసే అవకాశం లభించినందుకు ఉద్యోగ విరమణ సమయంలో ఆయన ఎంతో సంతృప్తిని పొందుతున్నారని తెలిపారు. ఉద్యోగ విరమణ అనంతరం కారుమంచి శ్రీనివాస్ కుటుంబ సభ్యులతో ఆనందంగా, ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షించారు. అవసరమైన సందర్భాల్లో ఆయన సేవలను సమాజానికి అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కొంగర వెంకటేశ్వరరావు, కార్యదర్శి మోదుగు వేలాద్రి, ఎస్టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు దేవరకొండ సైదులు, టీజీఓ ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షుడు కస్తాల సత్యనారాయణ, రాష్ట్ర




కార్యవర్గ సభ్యుడు కొండపల్లి శేషు ప్రసాద్, తహసీల్దార్లు సైదులు, కృష్ణ ప్రసాద్, దొడ్డ పుల్లయ్య, రాంబాబు, ప్రసాద్, టీఎన్జీవో జిల్లా ట్రెజరర్ వెంకన్న, తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగుల జిల్లా అధ్యక్షుడు బిక్కు నాయక్, కార్యదర్శి కాంపాటి రమణ, జీపీఓ రాష్ట్ర సంఘ బాధ్యుడు షేక్ నాగుల్ మీరా, జిల్లా అధ్యక్షుడు మన్నె గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు. రిటైర్డ్ రెవెన్యూ సిబ్బంది, రెవెన్యూ సంఘాల నాయకులు, ఐడీఓసీ కార్యాలయ సిబ్బంది, గెజిటెడ్ అధికారులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని కారుమంచి శ్రీనివాస్‌ను ఘనంగా సన్మానించారు.

# బిజెపి కేంద్రం ప్రభుత్వం విఫలవిధానాలతోనే పెరిగిన ధరల భారం



## కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ అధిక ధరల భారం తో పేదల నడ్డి ఇరుస్తున్న వైనం

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుజ్జర్లపూడి రాంబాబు

**కామేపల్లి, ఆగస్టు 30 (జనం సాక్షి):** దేశంలో నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటుతూ సామాన్య ప్రజల నడ్డి ఈడుస్తూ జీవనాన్ని దుర్భరంగా మారుస్తున్నాయని, దీనికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలే ప్రధాన కారణమని కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుజ్జర్లపూడి రాంబాబుతీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రతిరోజూ మార్కెట్లో పప్పులు,వంట నూనెలు, కూరగాయలు, చక్కెర వంటి నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతుండటంతో మధ్యతరగతి,పేద ప్రజల కుటుంబాలపై కోలుకోలేని ఆర్థిక భారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. సంపాదన పెరగక,ఉన్న ఆదాయంతో కుటుంబాన్ని పోషించుకోలేక సామాన్యుడు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడని తెలిపారు. 'అచ్చే దిన్' మాటలు కేవలం కాగితాలకే పరిమితంఅధికారంలోకి వస్తే 'అచ్చే దిన్'(మంచి రోజులు) తెస్తామని దేశ ప్రజలకు పెద్ద ఎత్తున హామీలు ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం,నేడు నిత్యావసర ధరలను పెంచుతూ సామాన్యుడి నడ్డి విరుస్తోందని మండిపడ్డారు. కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటూ, సామాన్య ప్రజల కష్టాలను పట్టించుకోకపోవడం బీజేపీ ప్రభుత్వ ప్రధాని నరేంద్ర మోడీ.వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. ధరల నియంత్రణలో పూర్తిగా విఫలమైన కేంద్ర విధానాలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు.

తక్షణమే నిత్యావసర ధరలను అదుపులోకి తేవాలి

ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి పెరిగిన నిత్యావసర ధరలను అదుపులోకి తీసుకురావాలని, సామాన్య ప్రజలపై ఆర్థిక భారాన్ని తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం, వారి హక్కుల సాధన కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుండి పోరాడుతుందని, సామాన్యుడి గొంతుకగా నిలుస్తుందని స్పష్టం చేశారు.



# ఈదమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట

## ప్రత్యేక పూజలు నిర్వహించిన నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్

**హాలియా జనంసాక్షి ఆగస్టు 30**

హాలియా పట్టణం, 4వ వార్డ్ లో మునరుకాపు సంఘం ఆహ్వానం మేరకు ఈదమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని అమ్మ వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని పాడిపంటలు సమృద్ధిగా పండాలని అమ్మవారిని వేడుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కురాకుల వెంకటేశ్వర్లు, వద్దే సతీష్ రెడ్డి, నల్గొండ సుధాకర్,కడమంచి శ్రీను,సురభి రాంబాబు, నల్గొండ ఆంజనేయులు, కేసాని యాదయ్య, బండి మోహన్, గోపిశెట్టి నర్సింహా, సుగురు నారాయణ, లకుమాల మధు, లకుమాల లింగయ్య,మధు, శ్రవణ్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు..

# ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి

**హాలియా జనంసాక్షి ఆగస్టు 30**



అన్ని వృత్తుల కంటే ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీ పింగళి శ్రీ పాల్ రెడ్డి అన్నారు ఆదివారం హాలియాలో సుమంగళి ఫంక్షన్ హాల్ లో పి ఆర్ టి యూ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చే న్ను వెంకట్ రెడ్డి పదవి విరమణ సభకు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ. ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని విద్యార్థులను తమ బావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో వెంకటరెడ్డి పాత్ర ఎంతో కీలకమైనదని ఆయన సేవలు ను అభినందించారు. భౌతిక శాస్త్రంలో విద్యార్థులకు ప్రయోగాలతో విద్యార్థులకు విద్యాబోధన అందించే వారిని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలోనల్లగొండ జిల్లా పి ఆర్ టి యు టి ఎస్ అధ్యక్షులు శ్రీ కాళం నారాయణ రెడ్డి గారు,పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ మేకల జానారెడ్డి గారు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శ్రీ కొల్లు శ్రీనివాస్ రెడ్డి గారు, అనుముల మండల ప్రధాన కార్యదర్శి శ్రీ మంచికంటి మధు గారు,హాలియా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ సలికంటి సైదులు గారు, పులిమామిడి హెచ్ఎం శ్రీమతి శైలజ హాలియా విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ పాంపాటి పాండరయ్య నల్గొండ జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు చీదళ్ళ లింగయ్య కొత్త మాసూ శ్రీనివాసు ఉపాధ్యక్షులుగ,బి జె పి రాష్ట్ర నాయకులు శ్రీ చెన్ను వెంకటనారాయణ రెడ్డి గారు, ఆదర్శ ఉపాధ్యాయులు కంచర్ల సోమిరెడ్డి గారు , అనుముల మండల పి ఆర్ టి యు టి ఎస్ సీనియర్ నాయకులు వడ్యా నోవా గారు,కుంచం హరివర్ధన్ గారు,కట్టంగూరు మండల ప్రధాన కార్యదర్శి శ్రీ చింతకాయల పుల్లన్న గారు తదితరులు.పాల్గొన్నారు.

## మొక్కల పెంపకంతో పర్యావరణ పరిరక్షణ

**మోత్కూర్ ఆగస్టు 30 (జనంసాక్షి)**

మోత్కూర్ మున్సిపాలిటీ పదో వార్డులో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్డులో పచ్చదనం పెంపొందించడంతో పాటు పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఇంటింటికీ మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ నల్ల మధు యాదవ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని, పర్యావరణ పరిరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. మొక్కల పెంపకంతో భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చన్నారు. కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ మహేష్, మున్సిపల్ సిబ్బంది, వర రాములు యాదవ్, జటంగి పరుశరాములు, అనంతరెడ్డి, మహేష్, మల్లయ్య, రాములు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



### తిమ్మాపురంలోని సూర్యనారాయణస్వామి దేవాలయంలో ఘనంగా పూజలు

జాజిరెడ్డిగూడెం మండలం **జనంసాక్షి ఆగస్టు 30**

జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురం గ్రామంలో గల అఖండ జ్యోతి స్వరూప సూర్యనారాయణ స్వామి క్షేత్రంలో భక్తులు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారు జామున ఉషాపద్మిని ఛాయా సమేత సూర్యనారాయణ స్వామిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు జరిపారు. అనంతరం యజ్ఞశాలలో మహాసౌరహోమాన్ని నిర్వహించారు. అలాగే క్షేత్ర ఆవరణలోని కార్యసిద్ధి వీర హనుమాన్, శ్రీరామ కోటి స్తూపాలను కూడా భక్తులు దర్శించుకున్నారు. కాగా వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. తీర్థ ప్రసాదాలు అందజేసి అన్న ప్రసాద వితరణ జరిపారు. ఈకార్యక్రమంలో క్షేత్ర వ్యవస్థాపకురాలు రజిత జనార్ధనస్వామి, ఇంద్రారెడ్డి, గణపురం నరేష్, అర్చకులు అంకిత్ పాండే, భీం పాండే, భక్తులు పాల్గొన్నారు.

### ట్రాక్టర్ యజమానుల సంఘం ఆధ్వర్యంలో మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న ట్రాక్టర్ యజమానులు



జాజిరెడ్డిగూడెం మండలం **జనంసాక్షి ఆగస్టు 30**

అర్వపల్లి గ్రామానికి చెందిన ట్రాక్టర్ యజమానుల సంఘం సభ్యుడు శివరాత్రి వెంకన్న తండ్రి శివరాత్రి బుడ్డయ్య ఇటీవల మృతి చెందారు. దీంతో ట్రాక్టర్ యజమానుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మృతుడి కుటుంబ సభ్యులకు రూ. 20 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు కట్టెల రాము, గౌరవ అధ్యక్షుడు కనుకు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు సుంకరి వెంకన్న, కార్యదర్శి బైరబోయిన సంతోష్, కోశాధికారి నోముల కార్తీక్, సభ్యులు నాగయ్య, బైరబోయిన భూమయ్య, రామలింగయ్య, మేకల సంతు, కనుకు నాగరాజు, ట్రాక్టర్ యజమానులు పాల్గొన్నారు.

### అర్వపల్లి గ్రామంలో ధ్యాన శిక్షణలో పాల్గొని మాట్లాడుతున్న ఇన్చార్జి ఎం.వి.రంగారావు

జాజిరెడ్డిగూడెం మండలం **జనంసాక్షి ఆగస్టు 30**



ప్రతిరోజు ధ్యానం చేయడం వలన మానసిక ప్రశాంతతతో పాటు అనారోగ్య సమస్యలు దరిచేరకుండా దూరమవుతాయని చక్కటి ఆరోగ్యం లభిస్తుందని సూర్యాపేట హార్ట్ ఫుల్ నెస్ సంస్థ ఇంచార్జ్ ఎం వెంకటరంగారావు అన్నారు. అర్వపల్లి లోని ధ్యాన శిక్షణ కేంద్రంలో ఆదివారం శ్రీరామచంద్ర మిషన్, హార్ట్ ఫుల్ నెస్ సంస్థల ఆధ్వర్యంలో ఉచిత ధ్యాన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట రంగారావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ధ్యానం చేస్తూ ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మను బోతుల వీరయ్య, మేకల సత్యనారాయణ, ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

## ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలి

## సర్పంచ్ అర్రూరి నరేష్



**మాడుగులపల్లి, ఆగస్టు 30 (జనంసాక్షి):** మాడుగులపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రజలందరూ అన్యథా భావించకుండా తమ ఇళ్ల వద్ద తప్పనిసరిగా ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలని సర్పంచ్ అర్రూరి నరేష్ కోరారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో మురుగునీరు రోడ్లపైకి చేరకుండా ఉండటంతో పాటు భూగర్భ జలమట్టాన్ని పెంచేందుకు ఇంకుడు గుంతల నిర్మాణం ఎంతో ఉపయోగపడుతుందన్నారు మురుగునీరు నిల్వ ఉండకుండా చూడటం వల్ల దోమల వ్యాప్తి అరికట్టబడి, గ్రామస్థులు రోగాల బారిన పడకుండా ఉంటారని తెలిపారు గ్రామ పరిశుభ్రత, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఇంకుడు గుంతలను నిర్మించుకుని గ్రామ సమగ్ర అభివృద్ధికి సహకరించాలని సర్పంచ్ నరేష్ విజ్ఞప్తి చేశారు.

## వైభవంగా ముత్యాలమ్మ తల్లి పండుగ పూజలో పాల్గొన్న పిల్లుట్ల రఘు

**గరిడేపల్లి, ఆగస్టు 30 (జనంసాక్షి):**

గరిడేపల్లి మండలంలోని రంగాపురం గ్రామంలో శ్రీ ముత్యాలమ్మ తల్లి పండుగ వేడుకలు వైభవంగా జరిగాయి. వేడుకలకు ముఖ్య అతిథిగా పిల్లుట్ల రఘు హాజరయ్యారు. ఆయనకు గ్రామస్తులు, యువకులు ఆలయ కమిటీ ఘన స్వాగతం పలికారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఎంపీటీసీ, ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## సాతానిగూడెం, గ్రామాల్లో వైభవంగా ముత్యాలమ్మ తల్లి పూజలు

**కామేపల్లి,ఆగస్టు 30(జనంసాక్షి):**
కామేపల్లి మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ముత్యాలమ్మ తల్లి పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధల నడుమ జరిగాయి. అదేవిధంగా కామేపల్లి, సాతానిగూడెం గ్రామాల్లో ఉదయాన్నే ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.తెల్లవారు జామునే మహిళలు సాంప్రదాయబద్ధంగా జల బిందెలతో తరలివచ్చి అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం నైవేద్యాలతో సిద్ధం చేసిన బోనాలను తలపై ఎత్తుకుని మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపుగా వెళ్లి ముత్యాలమ్మ తల్లికి సమర్పించారు.?ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ. వానలు సమృద్ధిగా కురిసి,పంటలు బాగా పండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు.తమ కుటుంబాలను, పిల్లాపాపలను, పాడిపశువులను ఎలాంటి రోగాలు రాకుండా చల్లగా చూడాలని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల కొంగుబంగారమై కోరిన కోరికలు తీర్చే తల్లిగా ముత్యాలమ్మకు గ్రామీణ ప్రాంతాల్లో విశేష ప్రాధాన్యం ఉందని పేర్కొన్నారు.?ఈ కార్యక్రమంలో సాతానిగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ భూక్య రెడ్యా, సాతానిగూడెం ఉప సర్పంచ్‌తో పాటు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సత్తి వీరబాబు గ్రామ పెద్దలు దుద్దుకూరు నాగేశ్వరరావు, ఎల్లంకి నవీన్,కదారి చంద్రయ్య, దుద్దుకూరి భాస్కరరావు, సంద్ర వెంకటయ్య పెద్ద సంఖ్యలో ప్రజలు గ్రామస్తులు, మహిళలు మా ఇంటి ఆడపడుచులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.





## జర్నలిస్టులకు ఉచిత కంటి, దంత, వైద్య సేవలు

**ఖమ్మం కార్పొరేషన్, ఆగస్టు 30(జనంసాక్షి )**
జర్నలిస్టులు, మీడియా సిబ్బంది ఆరోగ్య పరిరక్షణకు ఖమ్మం జిల్లా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఉచిత వైద్య శిబిరాన్ని నేడు(సోమవారం ) ఉదయం 9 గంటలకు గట్టయ్య సెంటర్‌లోని మహారాష్ట్ర బ్యాంక్ పైన రెండో అంతస్తులో వైద్య శిబిరం జరుగుతుంది. శిబిరంలో జర్నలిస్టులకు ఉచిత కంటి పరీక్షలు, ఉచిత దంత వైద్య పరీక్షలు, అవసరమైన వైద్య సలహాలు అందించనున్నారు.కంటి విభాగంలో దృష్టి సమస్యలు, కంటి సంబంధిత ఇతర సమస్యలను వైద్యులు పరీక్షించి తగిన సూచనలు అందించనున్నారు. అలాగే దంత విభాగంలో పళ్ల సమస్యలు, చిగుళ్ల సమస్యలు, దంతాల శుభ్రత, రూట్ కెనాల్ తదితర సమస్యలకు సంబంధించి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన సలహాలు ఇవ్వనున్నారు. మీడియా రంగంలో నిరంతరం విధులు నిర్వహించే జర్నలిస్టులు, ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని ప్రెస్ క్లబ్ నిర్వాహకులు తెలిపారు. బిజీ షెడ్యూల్ కారణంగా వైద్య పరీక్షలకు దూరంగా ఉండే మీడియా ప్రతినిధులకు ఈ ఉచిత వైద్య శిబిరం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, ఖమ్మం జిల్లాలోని అన్ని నియోజకవర్గాలు, మండలాల పరిధిలో పనిచేస్తున్న ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా జర్నలిస్టులు, ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఐ. ప్రభాకర్ పిలుపునిచ్చారు.

## తాజుద్దీన్ కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ రవిచంద్ర

**ఖమ్మం కార్పొరేషన్, ఆగస్టు 30 (జనంసాక్షి)**
ఇటీవల మృతి చెందిన బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ విభాగం ఖమ్మం జిల్లా అధ్యక్షులు మహమ్మద్ తాజుద్దీన్ కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ పార్లమెంటరీ నేత, వద్దిరాజు రవిచంద్ర ఆదివారం పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, తాజుద్దీన్ కుటుంబ పరిస్థితిని అడిగి తెలుసుకుని వారికి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా తాజుద్దీన్ పార్టీ పట్ల ఎంతో నిబద్ధతతో పనిచేసిన చురుకైన నాయకుడు అని, ఖమ్మం నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాల్లో ఎంతో ఉత్సాహంగా పాల్గొనేవారని రవిచంద్ర గుర్తు చేసుకున్నారు. ఆయన మృతి పార్టీకి, మైనార్టీ సామాజిక వర్గానికి తీరని లోటని పేర్కొన్నారు.తాజుద్దీన్ కుటుంబ పరిస్థితిని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తో కలిసి పార్టీ పెద్దల దృష్టికి తీసుకెళ్లి, పార్టీ పరంగా అవసరమైన సహాయ సహకారాలు అందేలా తన వంతు కృషి చేస్తానని రవిచంద్ర భరోసా ఇచ్చారు. వారి కుటుంబానికి, ముఖ్యంగా పిల్లలకు ఎలాంటి అవసరం వచ్చినా తనను సంప్రదించాలని సూచిస్తూ, వారు ఏమాత్రం మనోధైర్యం కోల్పోవద్దని ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, మాజీ కార్పొరేటర్ మక్బుల్, మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళి , సద్దాం, ఫిరోజ్, మహమ్మద్ రఫీ, షారుక్ అర్ఫత్, మునఫ్, బురహాన్, ఆసిఫ్, హిజార్ తదితరులు పాల్గొన్నారు.




## జర్నలిస్టుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించం : మాటేటి వేణుగోపాల్

**ఖమ్మం, ఆగస్టు 30 (జనంసాక్షి)**
జర్నలిస్టుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని జర్నలిస్టులను సమీకరించి పోరుబాట పడతామని టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్ హెచ్చరించారు. జర్నలిస్టులు ఎప్పుడు అడిగిన ప్రభుత్వం కాదనడం లేదని కానీ పని కూడా పూర్తి చేయడం లేదని ఖమ్మంలో ప్రభుత్వం కేటాయించిన స్థలం ఉండి అర్హులైన జర్నలిస్టుల జాబితా అధికారుల వద్ద ఉన్నా కూడా -నిర్ణయం తీసుకోవడంలో ఎందుకు జాప్యం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. టియుడబ్ల్యూజె (ఐజెయు) నగర కమిటీ సమావేశం ఆదివారం -స్థానిక మాంగళ్య ఫంక్షన్ హాల్లో జరిగింది. నగర అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వేణుగోపాల్ -మాట్లాడుతూ సుదీర్ఘ పోరాట చరిత్ర ఐజెయు సొంత మని పూర్వపు ఆంధ్రప్రదేశ్‌లో లో కానీ ఇప్పటి తెలంగాణలో కానీ జర్నలిస్టులకు -అమలవుతున్న ప్రతి సంక్షేమ పథకం ఐజెయు పోరాట ఫలితంగానే వచ్చిందన్నారు. హెల్త్ కార్డుల విషయంలో ఎన్నికల సందర్భంగా హామీ -ఇచ్చారని ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా హెల్త్ కార్డుల ద్వారా జర్నలిస్టులకు వైద్యం అందే ఏర్పాటు చేస్తామన్న హామీని ప్రస్తుత ప్రభుత్వం -నిలబెట్టుకోవాలని ఆయన కోరారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 400 మంది జర్నలిస్టులు అనారోగ్య కారణాలతో చనిపోయారని ఇప్పటికైనా -అనారోగ్యం బారిన పడిన జర్నలిస్టులను ఆదుకునేందుకు హెల్త్ కార్డులను తక్షణం జర్నలిస్టులకు అందించాలన్నారు. దేశంలోని పలు రాష్ట్రాల్లో ముఖ్యంగా తమిళనాడు, కేరళ తదితర రాష్ట్రాల్లో జర్నలిస్టులకు పింఛన్ స్కీంను అమలు చేస్తున్నారని రాష్ట్రంలో కూడా అమలు చేయాలని ఐజెయు డిమాండ్ చేస్తుందన్నారు. ఖమ్మం జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్య రెండు దశాబ్దాలుగా పెండింగ్లో లో ఉందని ఐజెయు పోరాట -ఫలితంగా 23 ఎకరాల స్థలాన్ని సొసైటీకి ఇస్తూ గత క్యాబినెట్ తీర్మానం చేసిందని దానిని జర్నలిస్టులకు అందించేందుకు సత్వరం చర్యలు చేపట్టాలన్నారు. ఐజెయు మంత్రుల హామీ మేరకు కొంత సమయం ఇచ్చామని మరింత తాత్సరం చేస్తే పోరాట బాట పడతామన్నారు. సెప్టెంబర్ మాసంలో అన్ని నియోజక వర్గాల సమావేశాలను పూర్తి చేసుకుని అక్టోబర్ లో ప్రభుత్వ తీరును బట్టి పోరాట కార్యాచరణ ప్రకటిస్తామని వేణుగోపాల్ తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం, ఇండ్ల స్థలాల సాధన పూర్తి భద్రత లక్ష్యంగా ఐజెయు పని చేస్తుందన్నారు. ఈ -సమావేశంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు నలజాల వెంకట్రావు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏనుగు వెంకటేశ్వరరావు, మైసా పాపారావు, రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావు, సామినేని మురారి, హౌజింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి -మహేందర్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నామా పురుషోత్తం, వీడియో జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఆలస్యం అప్పారావు, నగర కోశాధికారి ఏలూరి వేణుగోపాల్, నాయకులు మాధవరావు, వివిధ పత్రికల బ్యూరోలు ఎస్ కె మోహినుద్దీన్, సత్యనారాయణ, నగర కమిటీ -సభ్యులు, వివిధ చానెళ్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

## డప్పు దరువులతో మార్మోగిన బీరప్ప-కామరతి ఆలయం

**శ్రావణ మాసం సందర్భంగా రాజపురంలో ఘనంగా బోనం సమర్పణ**

**సంప్రదాయ నృత్యాలు.. బోనాలతో తరలివచ్చిన కురుమ భక్తజనం**

**అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 30 (జనంసాక్షి)**
శ్రావణ మాసం సందర్భంగా అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలోని రాజపురం గ్రామంలో బీరప్ప?కామరతి దేవాలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. గ్రామానికి చెందిన కురుమ కులస్థులు తమ ఆరాధ్య దైవాలైన బీరప్ప, కామరతి దేవతలకు బోనం సమర్పించేందుకు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.ఉదయం 10 గంటల నుంచి కురుమ మహిళలు, భక్తులు సంప్రదాయబద్ధంగా బోనాలు ఎత్తుకుని డప్పు దరువులు, సంప్రదాయ నృత్యాల మధ్య ఆలయానికి చేరుకున్నారు. అనంతరం బీరప్ప, కామరతి దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.నూతనంగా నిర్మించిన బీరప్ప?కామరతి దేవాలయంలో తొలి శ్రావణ మాసం బోనం కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో, అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. డప్పు చప్పుళ్లు, సంప్రదాయ నృత్యాలతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి. గ్రామస్తులు కుటుంబ సమేతంగా తరలిరావడంతో దేవాలయ ప్రాంగణం భక్తజన సందోహంతో సందడిగా మారింది.ఈ కార్యక్రమంలో దండి రాము, చింతల కేశవులు, బన్నె ఎసుబాబు, రామారావు, అప్పయ్య, సత్యం, శ్రీను, శశి, వెంకటేశ్వర్‌రావు, రామారావు, కృష్ణ, వేణు, ప్రసాద్, సుధాకర్, వెంకటేష్, లక్ష్మణ్, వెంకన్న, సాత్విక్, సూర్య గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.



## ఇల్లు వాటాల వివాదం ప్రాణాల మీదకు తెచ్చింది

○నాకు వాటా వుంది అంటూబావపై బావమరిది గొడ్డలితో దాడి

○తీవ్ర గాయాలతోబావ హాస్పటల్ పాలు

**పెనుబల్లి, ఆగస్టు 30 (జనంసాక్షి)**
ఇల్లు వాటాల వివాదం చివరకు ఓ యువకుడి ప్రాణాల మీదకు తెచ్చింది. అమ్మమ్మకు సంబంధించిన ఇంటిలో తనకు వాటా ఉందంటూ బావ యదిరాజు వెంకటకృష్ణపై బావమర్ది పిట్ల శివ గొడ్డలితో దాడి చేయడంతో బావకు తీవ్ర గాయాలై ఖమ్మం ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతున్న సంఘటన పెనుబల్లి మండలం పెనుబల్లి గ్రామంలో చోటుచేసుకుంది. బంధువుల కథనం ప్రకారం పెనుబల్లి గ్రామానికి చెందిన యదిరాజు లక్ష్మీ నరసమ్మ గతంలో కొడుకు కోడలతోపాటు తన ఇంటిలో నివాసముండేది. కొడుకు మరణించడంతో కోడలు తన కొడుకు వెంకటకృష్ణతో ఆఇంటి నుంచిసొంత ఇంటికి వెళ్లిపోయింది. అప్పటినుంచి లక్ష్మీ నరసమ్మ కూతురు, అల్లుడు నాగేశ్వరరావు (నడిపి) తన ఇంటికి రప్పించుకొని వారితో నివాసం ఉంటుంది, నాగేశ్వరరావు భార్య చనిపోవడంతో కొడుకు శివ వేరే గ్రామంలో నివాసం ఉంటున్నాడు. అప్పటినుండి లక్ష్మీ నరసమ్మ మనవడు యది రాజు వెంకట కృష్ణకు, కూతురు కొడుకు పిట్ల శివకు, శివ తండ్రి నాగేశ్వరావుకి మధ్య ఇంటివాటాపై వివాదం జరుగుతుందని బంధువులు తెలిపారు. తరచూ ఇంటివాటాపై వీరి మధ్య జరుగుతున్న వివాదం ముదిరి శనివారం రాత్రి దాడికి దారితీసింది. పిట్ల శివ తన బావ వెంకటకృష్ణ పై ఇంటిలో నాకు వాటా ఉంది అంటూ గొడ్డలితో దాడిచేసి బావ చనిపోయాడని అనుకోని గొడ్డలితో వీఎం బంజర్ పోలీస్ స్టేషన్లో లొంగిపోయాడు. తీవ్ర గాయాల పాలైన వెంకటకృష్ణను బంధువులు పెనుబల్లి వైద్యశాలకు తరలించారు. ప్రాథమిక వైద్యం అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ మేరకు వెంకటకృష్ణ బంధువులు వి.ఎం బంజర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. సీఐ ముత్తు లింగయ్య, ఏఎస్ఐ శ్రీను సంఘటనా స్థలానికి వెళ్లి సమాచారం సేకరించారు. గాయాల పాలైన వెంకట కృష్ణ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు.



జనంసాక్షి

# కూల్చివేతలతో నాకేం సంబంధం లేదు!

○పువ్వాడ ఉదయ్‌నగర్ వివాదంపై సర్పంచ్ సిద్దిక్ ఫైర్
○రాజకీయ దురుద్దేశంతోనే బురదజల్లే యత్నాలు
○కాంగ్రెస్ పార్టీకి, నాకు ముడిపెట్టడం సరికాదు



**ఖమ్మం, (జనంసాక్షి):**
ఖమ్మం సమీపంలోని పువ్వాడ ఉదయ్‌నగర్‌లో ఇటీవల చోటు చేసుకున్న ఇళ్ల కూల్చివేత వ్యవహారంతో తనకు గానీ, కాంగ్రెస్ పార్టీకి గానీ ఎలాంటి సంబంధం లేదని స్థానిక సర్పంచ్ సిద్ధిక్ స్పష్టం చేశారు. రాజకీయ స్వార్థంతోనే కొందరు నాయకులు, కుల, ప్రజా సంఘాల ప్రతినిధులు తనపై లేనిపోని అసత్య ఆరోపణలు చేస్తూ బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. పువ్వాడ ఉదయ్‌నగర్ పరిణామాల్లో తనను, తన అనుచరులను అనవసరంగా వివాదంలోకి లాగడం వెనుక రాజకీయ కుట్ర దాగి ఉందని ఆరోపించారు. కూల్చివేతలు చేపట్టిన వ్యక్తులు తమ వద్ద ఉన్న నిబంధనలు, చట్టబద్ధమైన ఆధారాలు, పత్రాల మేరకే ఆ చర్యలు తీసుకున్నారని, ఇందులో తన వ్యక్తిగత ప్రమేయం ఇసుమంతైనా లేదని తేల్చిచెప్పారు.

**వాస్తవాలు తెలుసుకోవాలి..**
తన ఎదుగుదలను ఓర్వలేక, రాజకీయ ప్రతిష్ఠను దెబ్బతీయాలనే దురుద్దేశంతోనే ఇటువంటి అసత్య ప్రచారాలు సృష్టిస్తున్నారని సిద్ధిక్ ధ్వజమెత్తారు. ప్రజలు, నాయకులు వాస్తవాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి మాట్లాడాలని హితవు పలికారు. సంబంధిత అధికారులు, బాధితుల నుంచి పూర్తి వివరాలు తెలుసుకుంటే అసలు నిజాలు వెలుగులోకి వస్తాయని, అప్పటివరకు ఇలాంటి నిరాధార ఆరోపణలు చేయడం మానుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



## బీఆర్ఎస్ నేతకృష్ణ ప్రసాద్‌ను పరామర్శించిన పార్టీ శ్రేణులు

**కామేపల్లి, ఆగస్టు 30 (జనంసాక్షి):**
అనారోగ్యంతో బాధపడుతున్న బీఆర్ఎస్ పార్టీ మండల నాయకుడు మూడ్ కృష్ణ ప్రసాద్‌ను కామేపల్లి మండల బీఆర్ఎస్ నాయకులు ఆదివారం పరామర్శించారు. ఆయన నివాసానికి వెళ్లిన నాయకులు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా ఆరోగ్యంగా పూర్తిగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు అంతోటి అచ్చయ్య, సామా మోహన్ రెడ్డి,మల్లెంపాటి శ్రీనివాసరావు మండల యూత్ ప్రెసిడెంట్ బానోత్ మంగు,ముచ్చర్ల గ్రామ పంచాయతీ సర్పంచ్ జామ్ లుసి గడ్డం వెంకటేశ్వర్లు, మూడ్ శ్రీను,బానోత్ రవి.కన్నమాల రాంబాబు, చిప్పలపల్లి శ్రీనివాసరావు, ఆదూరి ప్రసాద్, రామకృష్ణ, రాందాస్,మధు, సూర్య,భాను ప్రసాద్, బొంగాని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అనాథ మృతదేహాలకు గౌరవప్రద అంత్యక్రియలు

### రెండు వేర్వేరు ఘటనల్లో మానవత్వం చాటిన అన్నం ఫౌండేషన్



**ఖమ్మం, (జనంసాక్షి) :**
ఖమ్మం నగరంలో అనాథలుగా మృతి చెందిన ఇద్దరు వృద్ధులకు అన్నం ఫౌండేషన్ ఆధ్వర్యంలో గౌరవప్రదంగా అంత్యక్రియలు నిర్వహించారు. ఖమ్మం నగరంలోని మదర్ తెరిసా నిర్మల ఉదయ్ వృద్ధుల ఆశ్రమంలో దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతూ 87 సంవత్సరాల అనాథ వృద్ధురాలు మృతి చెందారు. ఆశ్రమ నిర్వాహకులు మృతదేహానికి దహన సంస్కారాలు నిర్వహించాలని అన్నం ఫౌండేషన్‌కు లిఖితపూర్వకంగా తెలియజేశారు. దీంతో అన్నం ఫౌండేషన్ అంబులెన్స్‌లో ఆశ్రమానికి చేరుకున్న సిబ్బందికి మదర్ తెరిసా సిస్టర్స్ మృతదేహాన్ని అప్పగించారు. అనంతరం మృతదేహాన్ని అన్నం ఫౌండేషన్‌కు తరలించి, పూలు, పూలదండలతో అలంకరించి గౌరవం సమర్పించారు. అనంతరం మల్లేపల్లి వైకుంఠధామానికి తరలించి దహన సంస్కారాలు నిర్వహించారు. మరో ఘటనలో ఖమ్మం నగరంలోని మూడో పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో మధ్య రైల్వే గేట్ నుంచి నత్తికి టాకీస్ వైపు వెళ్లే మార్గంలో ఇల్లు కూల్చివేస్తున్న వసారాలో రాళ్ల మధ్య సుమారు 75 సంవత్సరాల వయసున్న గుర్తుతెలియని వృద్ధుడు మృతి చెంది కనిపించాడు. ఈ విషయాన్ని మూడో పట్టణ పోలీసులు అన్నం ఫౌండేషన్‌కు సమాచారం అందించారు. దీంతో ఫౌండేషన్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని పోలీసుల సమక్షంలో మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడి వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదు. రెండు చేతుల ఉంగరపు వేళ్లకు సాధారణ ఉంగరాలు ఉన్నాయి. కుడికాలి పాదం వద్ద తీవ్రంగా చెడిపోయి దుర్వాసన వస్తుండగా, మృతుడు చొక్కా, లుంగీ ధరించి ఉన్నట్లు గుర్తించారు. పోలీసుల సమక్షంలో మృతదేహాన్ని అక్కడి నుంచి తరలించి, అన్నం ఫౌండేషన్ ఆధ్వర్యంలో గౌరవప్రదంగా అంత్యక్రియలు నిర్వహించారు. అనాథలుగా మిగిలిపోయిన వారికి చివరి సమయంలోనూ గౌరవం, ఆత్మీయత అందించాలనే లక్ష్యంతో అన్నం ఫౌండేషన్ చేస్తున్న సేవలు అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ రెండు కార్యక్రమాల్లో అన్నం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, చైర్మన్ అన్నం శ్రీనివాసరావుతో పాటు ఫౌండేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## అధిక సంఖ్యలో పెద్దమ్మ తల్లిని దర్శించుకున్న భక్తులు

**కొత్తగూడెం క్రైమ్ ,ఆగస్టు30 (జనం సాక్షి):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల పరిధిలోని కేశవపురం జగన్నాధపురం గ్రామాల మధ్య వెలసి ఉన్న శ్రీ కనకదుర్గ దేవస్థానంలో (పెద్దమ్మ గుడి) ఆదివారం పురస్కరించుకొని అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నప్రాసనలు తలనిలాలు, వాహనాలు ఇతర ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకుని తమను చల్లగా చూడాలని వేడుకున్నారు. భక్తుల సౌకర్యార్థం దేవస్థాన కార్య నిర్వహణ అధకారి ఆదేశాల మేరకు సిబ్బంది భక్తులకు పులిహోర, లడ్డు ,ప్రసాదం, మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేశారు.





## ఇందిరమ్మ అభయం మృతురాలి కుటుంబానికి రూ.10 లక్షలబీమా ధీమా

**కామేపల్లి,ఆగస్టు 30(జనంసాక్షి):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పొదుపు మహిళల భద్రత కోసం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ ప్రమాద బీమా పథకం పేద కుటుంబానికి కొండంత అండగా నిలిచింది.ఇటీవల ప్రమాదవశాత్తు దుర్మరణం చెందిన మహాలక్ష్మి పొదుపు సంఘం సభ్యురాలు బత్తుల శారద కుటుంబానికి రూ. 10 లక్షల పరిహారం అందించేందుకు సంబంధించి దరఖాస్తు వెరిఫికేషన్ వేగవంతంగా జరిగి పూర్తయింది.స్థానిక స్వర్ణభారతి గ్రామైక్య సంఘం కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో శ్రీనిధి ఆర్ఎం రవీందర్ మండల సమైక్య సభ్యురాలు శ్రీనిధి మేనేజర్ సైజేశ్వరరావు కామేపల్లి ఏపిఎం వెంకట్రావు.క్లెయిమ్ పత్రాలను పరిశీలించారు. బాధిత కుటుంబానికి బీమా పరిహారం త్వరితగతిన అందే విధంగా పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి భీమా నిధులను మంజూరు అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో సిసి పుష్పకుమారి సుజాత.మహాలక్ష్మి గ్రూప్ సభ్యులు లబ్ధిదారులు బత్తుల వెంకట స్వామి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ బాధితుడిని పరామర్శించిన గ్రామ సర్పంచ్ ఆరెం అచ్చమ్మ

**కామేపల్లి,ఆగస్టు30 (జనంసాక్షి):**
రోడ్డు ప్రమాదంలో గాయాలపాలైన బాధితుడిని కలిసిన.కెప్టెన్ బంజారా గ్రామ సర్పంచ్ ఆరెం అచ్చమ్మ వారి కుటుంబ సభ్యులను కలిసి తన ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా చూసుకోవాలని తెలిపారు.?మండలంలోని కెప్టెన్ బంజారా గ్రామానికి చెందిన బ్రహ్మచారి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. ఆసుపత్రిలో కొన్ని రోజులు చికిత్స పొంది, ప్రస్తుతం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న బ్రహ్మచారిని గ్రామ సర్పంచ్ ఆరెం అచ్చమ్మ పరామర్శించారు.?ఆయన నివాసానికి వెళ్లిన సర్పంచ్, బ్రహ్మచారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా పూర్తిగా ఆరోగ్యం కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా బాధితుడి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన సర్పంచ్ అచ్చమ్మ, తనకు సాధ్యమైనంత వరకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ప్రజల కష్టసుఖాల్లో తోడుగా నిలవడమే తన మొదటి ప్రాధాన్యత అని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.



## సీతారామ ప్రాజెక్టు ద్వారా పాలేరు రైతంగానికి నీళ్లు అందించాలి

### సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు డిమాండ్

**ఖమ్మం రూరల్, ఆగస్టు 30:(జనం సాక్షి )**
సీతారామ ప్రాజెక్టు ద్వారా పాలేరు నియోజకవర్గ రైతాంగానికి సాగునీరు అందించి పంటలను కాపాడాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఖమ్మం రూరల్ మండలంలోని ఎం, వెంకటాయపాలెం గ్రామంలో జిల్లా స్థాయి రాజకీయ శిక్షణా తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు ఎస్కే లాలుమియా అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు .పాలేరు నియోజకవర్గంలోని చెరువు ఆయకట్టు పరిధిలోని కూసుమంచి, నేలకొండపల్లి మండలాల్లోని సుమారు 21 వేల ఎకరాలకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కోట్లాది రూపాయలతో ప్రాజెక్టులు నిర్మిస్తున్నప్పటికీ జిల్లా రైతాంగానికి ప్రయోజనం చేకూరేలా ప్రాజెక్టులను రూపకల్పన చేయడంలో పాలకులు విఫలమవుతున్నారని విమర్శించారు. సీతారామ ప్రాజెక్టును త్వరగా పూర్తి చేసి పాలేరు ప్రాంతానికి నీరు అందించాలని డిమాండ్ చేశారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఆయకట్టు ద్వారా చెరువులను నింపి రైతాంగాన్ని ఆదుకోవాలని కూడా కోరారు. కేంద్ర ప్రభుత్వం నిత్యావసర వస్తువుల ధరలను పెంచి సామాన్య, మధ్యతరగతి ప్రజలపై భారాలు మోపుతోందని ఆరోపించారు. కార్పొరేట్ సంస్థలకు రాయితీలు కల్పిస్తూ ప్రజలపై పన్నుల భారాన్ని పెంచుతున్నారని విమర్శించారు. ప్రజలు ధరల పెరుగుదలకు, ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కమ్యూనిస్టు కార్యకర్తలు ఉక్కు క్రమశిక్షణతో వ్యవహరిస్తూ ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్మించాలని సూచించారు. కమ్యూనిస్టు ఉద్యమ నాయకుల పోరాట స్ఫూర్తితో పాలకవర్గాల దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. రాజకీయ తరగతుల్లో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఆవుల అశోక్ "సరుకు?శ్రమ?అదనపు విలువ" అంశంపై కార్యకర్తలకు బోధించారు. కార్పొరేట్ సంస్థలు కార్మికుల శ్రమను దోపిడీ చేస్తున్నాయని ఆయన విమర్శించారు. కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తలకాయ నొప్పి లేస్తుంది పార్టీ జిల్లా కార్యదర్శి సీవై పుల్లయ్య ప్రిన్సిపాల్‌గా వ్యవహరించగా, గంట శ్రీనివాసరావు, గుర్రం అచ్చయ్య, జి.రామయ్య, ఆర్.శివలింగం తదితరులు పాల్గొన్నారు.



# అందరితో పాటే నేను.. ఇదే నా నైజం

## దర్పం చూపని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ.. గురువులతో కలిసి భోజనం చేస్తూ ఆదర్శం

**చండ్రుగొండ, ఆగస్టు 30 (జనంసాక్షి):** అధికారం చేతిలో ఉన్నా ఆ దర్పం ఏ మాత్రం కనిపించకుండా.. సామాన్యుడిలా అందరితో కలిసిమెలిసి ఉండటం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ప్రత్యేకతగా నిలిచింది. "ఎమ్మెల్యేను కదా.. నాకు ప్రత్యేక ఏర్పాట్లు చేయండి" అనే భావనకు తావివ్వకుండా, అందరితో పాటే తాను అనే తీరుతో ఆయన వ్యవహరించిన తీరు పలువురి ప్రశంసలు అందుకుంది. ఆదివారం చండ్రుగొండ మండల కేంద్రంలో నిర్వహించిన విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగుల భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే జారే ఆదినారాయణ హాజరయ్యారు. కార్యక్రమం అనంతరం ఉపాధ్యాయులు, ఉద్యోగులతో కలిసి మధ్యాహ్న భోజనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గురువులతో పాటు స్వయంగా లైనులో నిలబడి ప్లేటు తీసుకుని భోజనం కోసం వేచి ఉండటం అందరి దృష్టిని ఆకర్షించింది. ఎమ్మెల్యే హోదాలో ఉన్నప్పటికీ ఎలాంటి ప్రత్యేకతను ప్రదర్శించకుండా గురువులకు గౌరవం ఇస్తూ, ఉద్యోగులతో ఆత్మీయంగా మెలుగుతూ ఆయన చూపిన సరళత అక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. ప్రజాప్రతినిధిగా పదవిని హోదాగా కాకుండా బాధ్యతగా భావిస్తూ, ప్రజల మధ్య సామాన్యుడిలా మమేకమవుతున్న ఎమ్మెల్యే తీరు ఆదర్శప్రాయమని పలువురు అభిప్రాయపడ్డారు. ప్రజల సమస్యలను వినడంలో ముందుండటమే కాదు.. ప్రజలతో కలిసి నడవడంలోనూ ముందుండే నాయకుడిగా జారే ఆదినారాయణ నిలుస్తున్నారని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ తరహాలో బీసీ కులగణన చేపట్టాలి

### ధనంజయ నాయుడు

**గరిడేపల్లి, ఆగస్టు 30( జనంసాక్షి):** జాతీయ జనగణన లో ఎస్సీ, ఎస్టీల తరహాలో బీసీ కుల గణన చేపట్టాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనంజయ నాయుడు డిమాండ్ చేశారు. గరిడేపల్లి లో ఆదివారం ఆయన మాట్లాడుతూ బీసీలను లెక్కించకుండా జనగణన చేస్తే బీజేపీ మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు. తెలంగాణ, బీహార్ తరహాలో కొత్త ప్రశ్నావళి రూపొందించాలని కోరారు.ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు మళ్లించే అధికారులపై చర్యలు తీసుకోవాలని వారిపై దాడుల కేసులను వేగంగా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.



## ఉభయ ఖమ్మం జిల్లాల బీఆర్ఎస్ శ్రేణులకు మాజీ మంత్రి పువ్వాడ పిలుపు

**ఖమ్మం కార్పొరేషన్, ఆగస్టు 30 (జనంసాక్షి)** బీఆర్ఎస్ పార్టీ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల తరపున ప్రశ్నిస్తూ ఉద్యమిస్తుందని మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. సెప్టెంబర్ 1 నుంచి 10వ తేదీ వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రత్యేక కార్యాచరణలో భాగంగా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పువ్వాడ వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1,000 రోజులు గడుస్తున్నా ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో, పరిపాలనలో పూర్తిగా విఫలమైందని ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించడంతో పాటు, ప్రజలను చైతన్యపరిచేందుకు బీఆర్ఎస్ పార్టీ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుందని అన్నారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లోని అన్ని నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే నిరసన కార్యక్రమాల్లో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పిలుపునిచ్చారు




# మాఫియా అడ్డాగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయమా?

- అవినీతి, అక్రమాలతో సంబంధం లేదని ఎమ్మెల్యే ప్రజలకు ఎందుకు చెప్పడం లేదు?
- జీసీసీ, ప్రభుత్వ భూములను కాపాడాలి.
- బీఆర్ఎస్ నేతలు రావులపల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణ

**భద్రాచలం ఆగస్టు 30 (జనంసాక్షి)** భద్రాచలం నియోజకవర్గంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం మాఫియా ఆగడాలకు అడ్డాగా మారిందని బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి రావులపల్లి రాంప్రసాద్, నాయకుడు మానే రామకృష్ణ ఆరోపించారు. ఎమ్మెల్యే అనుచరులుగా చెప్పుకుంటున్న కొందరు క్యాంపు కార్యాలయాన్ని కేంద్రంగా చేసుకుని అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారంటూ విమర్శించారు. ఆదివారం భద్రాచలంలోని హరిత హోటల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఇసుక వ్యవహారంలో వివాదాల్లో ఉన్న వ్యక్తులు, భారీగా అప్పులు చేసి పరారైన వ్యక్తి, ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ నిరుద్యోగుల నుంచి డబ్బులు వసూలు చేశారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యే పీఏ కల్యాణ్ తదితరులు ఎమ్మెల్యే చుట్టూ తిరుగుతున్నారని వారు ఆరోపించారు. వీరి వ్యవహారాలపై ఎమ్మెల్యే ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. భద్రాచలంలో కొత్తగా మాఫియా వ్యవస్థ రూపుదిద్దుకుంటోందని, దానికి రాజకీయ అండ ఉందా అనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు. పీఏ కల్యాణ్ వ్యవహారంపై సమగ్ర విచారణ చేయాలి ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ నిరుద్యోగుల నుంచి భారీగా నగదు వసూలు చేశారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యే పీఏ కల్యాణ్ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలని బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేశారు. ఉద్యోగం వస్తుందనే ఆశతో అప్పులు చేసి మరీ నగదు చెల్లించిన పలువురు యువత తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. బాధితుల నుంచి పూర్తి వివరాలు సేకరించి విచారణ చేపట్టి, వారి నగదును తిరిగి ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.



**- జీసీసీ, ప్రభుత్వ భూములకు రక్షణ ఏదీ?**

భద్రాచలం నడిబొడ్డున ఉన్న జీసీసీ భూమిని కాంగ్రెస్ కార్యకర్త ఆక్రమిస్తున్నా ఎమ్మెల్యే పట్టించుకోవడం లేదని వారు ఆరోపించారు. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత ఎమ్మెల్యేకు లేదా అని ప్రశ్నించారు. నియోజకవర్గ అభివృద్ధి పేరుతో బీఆర్ఎస్ తరపున గెలిచిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం కాంగ్రెస్‌లో చేరిన తర్వాత అభివృద్ధి కంటే ఆస్తుల కూడబెట్టడంపైనే దృష్టి పెట్టారని విమర్శించారు. భద్రాచలం? వెంకటాపురం ప్రధాన రహదారి దుస్థితి ఇందుకు నిదర్శనమని అన్నారు. ప్రజలను మోసం చేసే ఏ వ్యవహారాన్నీ బీఆర్ఎస్ సహించబోదని, బాధితులకు అండగా నిలిచి అవినీతికి వ్యతిరేకంగా పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని నేతలు హెచ్చరించారు. బాధితులకు న్యాయం జరిగే వరకు తమ పార్టీ అండగా ఉంటుందని, అవసరమైతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు దొడ్డి తాతారావు, కణితి రాముడు, అయినవోలు పవన్‌కుమార్, కాకి అనిల్‌కుమార్, యువరాజు పాల్గొన్నారు.

### అందరికీ ఆదర్శప్రాయంగా నిలుస్తున్న

# కాల్లూరి సుధాకర్‌రావు దంపతులు

**చండ్రుగొండ, ఆగస్టు 30 (జనంసాక్షి):** తాను పుట్టి పెరిగిన ప్రాంతానికి, తాను విద్యాబోధన చేసిన పాఠశాలలకు, పేద విద్యార్థులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ విద్యాభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్న విశ్రాంత ఉపాధ్యాయులు, చండ్రుగొండ?అన్నపురెడ్డిపల్లి?జూలూరుపాడు విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కల్లూరి సుధాకర్‌రావు, పద్మావతి దంపతులు నేటి సమాజానికి ఆదర్శప్రాయంగా నిలుస్తున్నారనడంలో అతిశయోక్తి లేదు.విద్యార్థుల భవిష్యత్తే సమాజ భవిష్యత్తు అనే భావనతో సుధాకర్‌రావు దంపతులు తమ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. తాము గతంలో విద్యాబోధన చేసిన పాఠశాలలకు ఇతోధికంగా ఆర్థిక సహాయం అందిస్తూ, పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు తమ వంతు సహకారం అందిస్తున్నారు. అంతేకాకుండా పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు ప్రతి ఏటా ఆర్థిక ప్రోత్సాహకాలను అందిస్తూ వారి ఉన్నత విద్యకు అండగా నిలుస్తున్నారు.చండ్రుగొండ మండలంలోని వివిధ పాఠశాలల్లో పనిచేసిన సమయంలోనూ ఆయా పాఠశాలల అభివృద్ధికి తమవంతుగా విరాళాలు అందించి, విద్యార్థులకు మెరుగైన వాతావరణం కల్పించేందుకు కృషి చేశారు. ఉపాధ్యాయ వృత్తి నుంచి విశ్రాంతి పొందిన అనంతరం కూడా విద్యారంగంపై తమకున్న మమకారాన్ని కొనసాగిస్తూ సేవా కార్యక్రమాల్లో ముందుండటం అభినందనీయం.ఇటీవల చండ్రుగొండ మండల కేంద్రంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం భవన నిర్మాణానికి సుమారు రూ.10 లక్షల వరకు విరాళం అందించి, భవన నిర్మాణం పూర్తయ్యేందుకు కీలకంగా సహకరించారు. ఆదివారం జరిగిన భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సుధాకర్‌రావు దంపతుల సేవలను అభినందించారు. అదేవిధంగా విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సుధాకర్‌రావు దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించి, వారి సేవలను కొనియాడారు. విద్య, సేవ, దాతృత్వం అనే మూడు మార్గాల్లో నిరంతరం ముందుకు సాగుతున్న సుధాకర్‌రావు దంపతుల సేవలు పలువురికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయి.



### ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చిన

# దుబాకుల శ్రీనివాస్ యాదవ్

## పదవీ విరమణ సభలో డిసిసిబి డైరెక్టర్ మల్లిబాబు యాదవ్

**కామేపల్లి,ఆగస్టు 30(జనంసాక్షి):** ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చిన దుబాకుల శ్రీనివాస్ యాదవ్ ఎన్నో ఏళ్ల పాటు విద్యార్థులకు క్రమశిక్షణతో సేవలు అందిస్తూ ఉపాధ్యాయ వృత్తికి చరిత్రలో మర్చిపోని సంఘటన అని దుబాకుల శ్రీనివాస్ యాదవ్ చేసిన సేవలను కొనియాడారు. డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్,కాంగ్రెస్ నాయకులు ఆదివారం గార్ల మండలంలో నిర్వహించిన శ్రీనివాస్ యాదవ్ పదవీ విరమణ అభినందన సభలో వారు పాల్గొని మాట్లాడారు.?ఉపాధ్యాయుడిగానే కాకుండా గతంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా గొర్రెల సంఘాల ఏర్పాటుతో పాటు అనేక సామాజిక సేవా కార్యక్రమాల్లో ఆయన చురుగ్గా పాల్గొన్నారని గుర్తుచేసుకున్నారు. అందరితో ఆప్యాయంగా ఉండే ఉన్నత వ్యక్తిత్వం ఆయన సొంతమని పేర్కొన్నారు. అనంతరం దుబాకుల శ్రీనివాస్ - సుభాషిణి దంపతులను పూలదండ శాలువాతో కప్పి, పుష్పగుచ్చాలుందించి ఘనంగా సత్కరించి భావి జీవితం ఆయురారోగ్యాలతో సాలగా ఉండాలని ఆకాంక్షించారు.?ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుజ్జర్లపూడి రాంబాబు,జిల్లా కార్యదర్శి షేక్ పతే మహమ్మద్, తోటకూరి శివయ్య, చిత్తారు సింహాద్రి యాదవ్,రిటైర్డ్ ప్రిన్సిపాల్ దుబాకుల వెంకటేశ్వర్లు,లోడిగ వెంకన్న,ఉప సర్పంచ్ మేకల మల్లికార్జునరావు, శీలం పుల్లయ్య, చంద్రకాని గట్టయ్య, డాక్టర్ చంద్రకాని గురు,వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.



# నూతన దంపతులకు పీజీఆర్ ఆశీస్సులు

## వివాహ వేడుకకు హాజరై కీర్తి రెడ్డి-అశోక్ రెడ్డిలను ఆశీర్వదించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి

**గుర్రంపోడు: ఆగస్టు 30 (జనంసాక్షి)**
కనగల్ మండలం ధర్మేష్‌పురం ప్రాంతంలోని ఉపేందర్ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నిర్వహించిన వివాహ వేడుకలో హాజరగూడెం గ్రామపంచాయతీకి చెందిన పాశం అమరేందర్ రెడ్డి కుమార్తె పాశం కీర్తి రెడ్డి, అశోక్ రెడ్డిల వివాహ వేడుకకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి (పీజీఆర్) హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన దంపతులను ఆశీర్వదించి, వారు భవిష్యత్తులో సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో పాశం వేణుగోపాల్ రెడ్డి, పాశం భూపతి రెడ్డి, పాశం జగతి రెడ్డి, పాశం జగన్ రెడ్డి, పాశం సంతోష్ రెడ్డి, యాదగిరి రెడ్డి తదితరులు పాల్గొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.



# పెండింగ్ ప్రాజెక్టులపై ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి

## మాజీ మంత్రి హరీష్‌రావుకు వినతిపత్రం అందజేసిన ఇ.ఎల్.వి. భాస్కర్

**చౌటుప్పల్ ఆగస్టు 30 (జనం సాక్షి)**
సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న శివన్నగూడెం ప్రాజెక్ట్‌ను వెంటనే పూర్తి చేయడంతో పాటు, రాచకొండ ఎత్తిపోతల పథకాన్ని ప్రభుత్వం తక్షణమే మంజూరు చేసేలా రాబోయే శాసనసభ సమావేశాల్లో ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని బిఆర్ఎస్ పార్టీ శాసనసభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావును ఇ.ఎల్.వి. భాస్కర్ కోరారు. ఈ మేరకు హైదరాబాద్‌లో హరీష్‌రావును స్వయంగా కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ ప్రాంత రైతాంగ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, సాగునీటి ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేసేలా రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో గళమెత్తాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన హరీష్‌రావు, ప్రజా సమస్యలపై అసెంబ్లీ వేదికగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.



# వరుస చోరీలతో కలకలం!

## తాళం వేసిన ఇళ్లే దొంగల టార్గెట్.. రాత్రి, పగలు తేడా లేకుండా చోరీలు

## పోలీసులకు సవాల్‌గా మారుతున్న వరుస ఘటనలు

**మర్రిగూడ, ఆగస్టు 30 (జనంసాక్షి)**
మర్రిగూడ మండలంలో వరుస దొంగతనాలు ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నాయి. ముఖ్యంగా తాళం వేసి ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకుని దొంగలు చోరీలకు పాల్పడుతుండటంతో గ్రామస్తులు అప్రమత్తమవుతున్నారు. శివన్నగూడెం గ్రామంలో వారం రోజుల వ్యవధిలోనే రెండు చోరీలు జరగగా, తాజాగా ఖుదాబాక్షపల్లిలో మరో ఇంట్లో దొంగతనం జరగడం కలకలం రేపుతోంది.

**ఖుదాబాక్షపల్లిలో ఇంట్లో చోరీ**


మర్రిగూడ మండలం ఖుదాబాక్షపల్లికి చెందిన కందుకూరి బైండ్ల యాదయ్య వైద్యం కోసం హైదరాబాద్‌కు వెళ్లగా, ఇంట్లో ఎవరూ లేని సమయంలో గుర్తుతెలియని దొంగలు ఇంట్లోకి చొరబడ్డారు. ఇంట్లోని 2 తులాల బంగారం, 30 తులాల వెండి అపహరించినట్లు యాదయ్య భార్య పద్మ పోలీసులకు ఫిర్యాదు చేశారు.
సమాచారం అందుకున్న ఎస్ఐ బి. రాంబాబు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. క్లూస్ టీం, ఫింగర్ ప్రింట్ నిపుణులతో ఆధారాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

**శివన్నగూడెంలో వరుస చోరీలు**

ఇదిలా ఉండగా శివన్నగూడెంలో కూడా తాళం వేసి ఉన్న ఇళ్లే దొంగలకు టార్గెట్‌గా మారుతున్నాయి. గ్రామానికి చెందిన చిలుకూరి యాదయ్య, వెంకటమ్మ దంపతులు ఈ నెల 25న కుమార్తె రజితను కలిసేందుకు హైదరాబాద్‌కు వెళ్లారు. శుక్రవారం ఉదయం ఇంటి పక్కనే నివసించే మంచికంటి రేణుక ఫోన్ చేసి ఇంటి తలుపులు తెరిచి ఉండటంతో పాటు తాళం పగలగొట్టి ఉందని సమాచారం ఇచ్చారు. దీంతో యాదయ్య వెంటనే గ్రామానికి చేరుకుని ఇంటిని పరిశీలించగా తాళం పగలగొట్టి ఉండటాన్ని గుర్తించారు. బీరువాలో ఉంచిన 3 తులాల బంగారు చైన్, 12 తులాల వెండి పట్టాలు, రూ.11 వేల నగదు కనిపించకపోవడంతో చోరీ జరిగినట్లు గుర్తించారు.
రెండు నెలలుగా మూసి ఉన్న ఇంటిపైనా కన్ను
శివన్నగూడెంలో గంజి శ్రీనివాస్ తన భార్యతో కలిసి రెండు నెలల క్రితం సింగపూర్ వెళ్లారు. ఇంట్లో ఎవరూ లేరని గమనించిన దొంగలు తాళం పగలగొట్టి ఇంట్లోకి చొరబడి వస్తువులను చిందరవందర చేశారు. స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు.

**పోలీసుల నిఘా ఏ మేరకు?**

వరుసగా తాళం వేసి ఉన్న ఇళ్లనే దొంగలు లక్ష్యంగా చేసుకుంటుండటంతో గ్రామాల్లో భద్రతపై ప్రజల్లో ఆందోళన నెలకొంది. వారం రోజుల వ్యవధిలోనే ఒకే గ్రామంలో రెండు ఘటనలు, తాజాగా మరో గ్రామంలో చోరీ జరగడంతో పోలీసుల నిఘా మరింత పెంచాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు. రాత్రి వేళల్లో పెట్రోలింగ్ పెంచడంతో పాటు అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా పెట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. వరుస చోరీలకు పాల్పడుతున్న ముఠాను పోలీసులు త్వరగా గుర్తించి పట్టుకుంటారా? గ్రామాల్లో దొంగతనాలకు అడ్డుకట్ట వేస్తారా? అన్నది వేచి చూడాల్సి ఉంది.




### గరిడేపల్లి బస్టాండ్ లో మహిళలకు

# కనీస వసతులను ఏర్పాటు చేయాలి

## బీజేపీ మండల ఉపాధ్యక్షుడు మేకపోతుల వీరప్రసాద్ గౌడ్

**గరిడేపల్లి, ఆగస్టు 30 (జనంసాక్షి):**
గరిడేపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్‌లో కనీస వసతులు లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బీజేపీ మండల ఉపాధ్యక్షుడు మేకపోతుల వీరప్రసాద్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. గరిడేపల్లి మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బస్టాండ్‌లో మహిళలకు బాత్రూం, ప్రయాణికులకు తాగునీటి సౌకర్యం కల్పించాలని, కోదాడ నుంచి వచ్చే బస్సులు బస్టాండ్‌లోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పైకప్పు పెచ్చులు ఊడిపడుతున్న ప్రమాదకర భవనాన్ని వెంటనే మరమ్మతు చేయాలని, పరిసరాల్లో మద్యం సీసాలు తొలగించి పరిశుభ్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అధికారులు తక్షణమే స్పందించి సమస్యలను పరిష్కరించకపోతే బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.





సూర్యాపేటలో ఇంద్రవెల్లి ముత్యాలమ్మ బోనాల పండుగ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, నాయకులు

## బోనమెత్తిన పల్లెలు

# తిమ్మాపురంలో బోనాల పండుగ సంబరాలు

**ఆత్మకూర్ (ఎం) జనం సాక్షి ఆగస్టు (30)**
మండలం లో ని తిమ్మాపురం గ్రామంలో ఆదివారం రోజు బోనాల పండుగ సందర్భంగా గ్రామస్తులు గ్రామ దేవతల చుట్టూరా ఎడ్లబండ్లను పసుపు కుంకుమలతో మామిడి తోరణాలతో అలంకరించి ప్రదక్షిణలు చేయడం జరుగుతుంది. అనంతరం మహిళలు బోనాలతో బయలుదేరి గ్రామ దేవతల చుట్టూరా ప్రదక్షిణలు చేసి అనంతరం బోనాలను గ్రామ దేవతలకు సమర్పించటం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పూజలు నిర్వహించారు. గ్రామంలోని ప్రజలు సుఖఃసంతోషలతో,ఆయురారోగ్యాలుతో, పాడిపంటలతో, కరువు కాటకాలు లేకుండా ఉండాలని,వాన దేవుడు సమృద్ధిగా వానలు కురిపించాలని గ్రామ దేవతలను పూజించి ప్రార్థించినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొస్న లక్ష్మికిష్టయ్య, ఉప సర్పంచ్ బట్టు మహేష్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు, మహిళలు, భారీఎత్తున పాల్గొన్నారు.

# వృధాగా పోతున్న మంచినీరు

## సీసీ రోడ్ల మధ్యలో పలిగిన మిషన్ భగీరథ పైపు

## పట్టించుకోని అధికారులు - ప్రమాదాలకు ఆస్కారం

**గరిడేపల్లి, ఆగస్టు 30 (జనంసాక్షి):**
గరిడేపల్లి మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డు రామాలయం బజారులో సీసీ రోడ్డు కింద ఉన్న మిషన్ భగీరథ వాటర్ పైప్ లైన్ పగిలి గత కొన్ని నెలలుగా రోడ్డు మధ్యలో నుంచి నీరు ఉబికి పైకి వస్తోంది. దీంతో వేల లీటర్ల మంచినీరు వృధాగా రోడ్డుపైకి చేరుతోంది.సీసీ రోడ్డు కింద పైప్ లైన్ ఉండడంతో లీకేజీ వల్ల రోడ్డు కింద నుంచి బీటలు వారి పూర్తిగా దెబ్బతినే ప్రమాదం ఉంది. రోడ్డు మధ్యలో నుంచి నీరు రావడంతో వాహనదారులు జారిపడి ప్రమాదాలకు గురవుతున్నారు. పాదచారులు, ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.మండల కేంద్రంలోని ప్రధాన రహదారి కావడంతో ఎప్పుడూ రద్దీగా ఉంటుంది. అయినా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. లీకేజీని వెంటనే అరికట్టకపోతే సీసీ రోడ్డు పూర్తిగా దెబ్బతిని ప్రజాధనం వృధా అవుతుందని అంటున్నారు.ఇప్పటికైనా సంబంధిత మిషన్ భగీరథ అధికారులు, పంచాయతీ అధికారులు స్పందించి పైప్ లైన్ మరమ్మతులు చేసి నీటి వృధాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.





## నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

మోటకొండూరు, ఆగస్టు 30(జనం సాక్షి):-.
మోటకొండూరు మండలం ముత్తిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన పైళ్ల అరుణ, వెంకటరెడ్డి దంపతుల కుమారుడు రాజశేఖర్ రెడ్డి వివాహ వేడుక ఆదివారం భువనగిరి పట్టణంలోని శ్రీ సాయి కన్వెన్షన్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. ఈ వివాహ మహోత్సవంలో నాంచారిపేట పాల సంఘం చైర్మన్ పైళ్ల సుదర్శన్ రెడ్డి, 6వ వార్డు సభ్యుడు పైళ్ల మహేష్ రెడ్డి,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ సాధించే వరకు పోరాడుతాం

**సూర్యాపేట (జనంసాక్షి):**
సూర్యాపేటకుబుల్లెట్ ట్రైన్ సాధన సమితి అఖిలపక్ష పోరాట కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలో భాగంగా 17వ రోజు ఆదివారం అంగన్వాడీ మహిళలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు రాష్ట్రాల రాజధానుల మధ్యలో ఉన్న సూర్యాపేట పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నప్పటికీ పాలకుల నిర్లక్ష్యం కారణంగా రైలు మార్గాన్ని సాధించుకోలేకపోతున్నామని అన్నారు.మొదట ప్రకటించిన విధంగా సూర్యాపేట మీదుగా బుల్లెట్ ట్రైన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఈ దీక్షలో భాస్కరమ్మ, వసంత,ఏకలక్ష్మి సంతోషకుమారి, వెలుగు వనిత, పాల్గొన్నారు.ఈ దీక్షకు బుల్లెట్ ట్రైన్ సాధన అఖిలపక్ష పోరాట కమిటీ కన్వీనర్ ప్రొఫెసర్ ఆరుట్ల జానకిరెడ్డి, రమణాచారి, ధర్మార్జున్,డేవిడ్ కుమార్, సిఐటియు నాయకులు కోటగిరి వెంకట నారాయణ,నెమ్మాది వెంకటేశ్వర్లు,మట్టిపెల్లి సైదులు, జీడి బిక్షం, నవిలే ఉపేందర్,విద్యాసాగర్ రావు, నారబోయిన వెంకట్ యాదవ్, యాదయ్య,సట్టు నాగయ్య సంఘీభావం తెలిపారు.



## క్లస్టర్-4 విభాగంలో జిల్లా పోలీసు శాఖకు రాష్ట్రస్థాయిలో ప్రథమ ర్యాంక్

### ప్రశంసాపత్రం అందించి ఎస్పీ నరసింహ, జిల్లా పోలీసులను అభినందించిన రాష్ట్ర డీజీపీ సివి ఆనంద్

**సూర్యాపేట (జనంసాక్షి):**
సూర్యాపేట జిల్లా పోలీసు శాఖ శాంతి భద్రతల పరిరక్షణతో పాటు పనితీరులో రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచింది. క్లస్టర్-4 విభాగంలో జిల్లా సాధించిన సమగ్ర పనితీరును గుర్తించి, జిల్లా ఎస్పీ నరసింహకు రాష్ట్ర డీజీపీ సివి.ఆనంద్ ప్రశంసా పత్రాన్ని అందజేశారు.మొత్తం 8 కీలక పనితీరు సూచికల ఆధారంగా ఈ ర్యాంకింగ్ కేటాయించారు.చార్జ్‌షీట్ రేటు, నేరాల గుర్తింపు రేటు, శిక్షల శాతం, సగటు దర్యాప్తు సమయం, బాధితుల ఇంటి వద్ద కేసుల నమోదు, ఈ-పెట్టీ కేసులు, ఈ-చలాన్లు, డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలలో సమగ్ర పని తీరును గుర్తించారు.విధి నిర్వహణలో చూపిన అంకితభావం, నైపుణ్యం, విశిష్ట సేవలకు గాను జిల్లా పోలీసు సిబ్బందిని డీజీపీ ప్రత్యేకంగా అభినందించారు.సాంకేతికతను సద్వినియోగం చేసుకుని జిల్లా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నామని జిల్లా ఎస్పీ నరసింహ అన్నారు. నేరాలను నిరోధిస్తూ పని చేస్తున్నామని, కేసుల దర్యాప్తు వేగంగా చేస్తున్నట్లు తెలిపారు.బలమైన ఆధారాలు, సాక్ష్యాలను సేకరించి కోర్టుకు అందజేస్తున్నామని, కేసుల్లో నేరస్థులకు జైలు శిక్షలు పడుతున్నాయని తెలిపారు.



## 70 ఏళ్ల రైతుల నిరీక్షణకు తెర.. ప్రజా ప్రభుత్వంపై పెరిగిన విశ్వాసం

### సీలింగ్ భూముల పట్టాల పంపిణీ విజయవంతంపై కట్ట మల్లారెడ్డి కృతజ్ఞతలు

**నూతనకల్ ఆగస్టు 30(జనంసాక్షి)**
నూతనకల్ మద్దిరాల మండలాల రైతుల చిరకాల వాంఛ అయిన సీలింగ్ భూముల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రజానీకానికి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు నూతనకల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్ట మల్లారెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేసి కార్యక్రమం విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కట్ట మల్లారెడ్డి మాట్లాడుతూ దాదాపు 70 ఏళ్లుగా రైతులు ఎదురుచూస్తున్న సీలింగ్ భూముల సమస్యకు ప్రజా ప్రభుత్వ హయాంలో పరిష్కారం లభించడం చారిత్రాత్మక ఘట్టమని అన్నారు. తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ ప్రత్యేక చొరవతో నూతనకల్, మద్దిరాల మండలాల రైతుల ఎన్నో ఏళ్ల కల సాకారమైందని పేర్కొన్నారు."ఏళ్ల తరబడి ఎదురుచూసిన రైతుల కళ్లలో నేడు ఆనందం కనిపిస్తోంది ప్రజల సంక్షేమమే ధ్యేయంగా, పారదర్శక పాలనతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. రైతుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం చూపుతున్న చిత్తశుద్ధి ప్రజల విశ్వాసాన్ని మరింత బలపరుస్తోందని పేర్కొన్నారు.70 ఏళ్లుగా పరిష్కారం కాని సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికే సాధ్యమైందని కట్ట మల్లారెడ్డి అన్నారు.సీలింగ్ భూముల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నూతనకల్, మద్దిరాల మండలాల ప్రజలు, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ మీడియా సమావేశంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, మాజీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డుపల్లి అంజయ్య, మండల కాంగ్రెస్ నాయకులు నకిరకంటి వెంకన్న, పాల్వాయి నాగరాజు, చురకంటి చంద్రారెడ్డి, ఉప సర్పంచ్ నాగం సరిత, ఇమ్మరెడ్డి మహేష్ రెడ్డి, జటంగి గణేష్ యాదవ్, మద్దెల సురేందర్ గౌడ్, ఇరుగు కిరణ్, బొల్లేపల్లి సాయి కుమార్, పొట్టపెంజర శ్రీకాంత్, ఉపేందర్, మెగిళ్ళ వెంకన్న, అమీర్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఉచిత కంటి వైద్యం అందించడంలోనే మనసుకు తృప్తి

### ప్రముఖ కాంట్రాక్టర్ సంకినేని కృష్ణారావు

**తుంగతుర్తి ఆగస్టు 30 (జనంసాక్షి)**
సమాజంలో ఉన్న పేదలకు వైద్య సహాయం అందించడంలో తమ కుటుంబం ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉంటుందని ప్రముఖ కాంట్రాక్టర్ సంకినేని కృష్ణారావు అన్నారు, ఆదివారం మండల కేంద్రంలో తన తల్లిదండ్రులైన కీర్తిశేషులు సంకినేని రామారావు కమలమ్మ జ్ఞాపకార్థం అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి హైదరాబాద్ సారధ్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కంటి చూపు ప్రతి ఒక్కరి జీవితంలో ఎంతో విలువైనదని, ఆర్థిక ఇబ్బందుల కారణంగా కంటి వైద్యం పొందలేని పేద, మధ్యతరగతి ప్రజలకు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. సమాజ సేవలో భాగంగా అవసరమైన వారికి వైద్య సహాయం అందించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడం పట్ల తనకు ఎంతో తృప్తి ఇచ్చిందన్నారు, గ్రామీణ ప్రజల ఆరోగ్యం కోసం నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలు



సమాజాభివృద్ధికి ఎంతో దోహదపడతాయన్నారు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో కంటి వ్యాధుల నివారణకు ముందస్తుగా ఇటువంటి శిబిరాలు ఎంతో ఉపయోగకరమని అన్నారు, ఈ ఉచిత కంటి వైద్య శిబిరానికి ప్రజల నుండి పెద్ద ఎత్తున స్పందన రావడం ఆశించదగ్గ విషయం అన్నారు, తుంగతుర్తి గ్రామంతో పాటు పరిసర ప్రాంత గ్రామాల నుంచి 256 మంది కంటి పరీక్షల కోసం రిజిస్ట్రేషన్ చేసుకోగా, వైద్యులు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి తగిన వైద్య సలహాలు అందించారు. పరీక్షల అనంతరం 48 మందికి ఉచిత కంటి ఆపరేషన్ అవసరమని వైద్యులు గుర్తించారు. వారిని హైదరాబాద్కు తీసుకెళ్లడం జరుగుతుందని తెలిపారు. అక్షర ఫౌండేషన్ సూర్యాపేట ఆధ్వర్యంలో ప్రజలకు మరిన్ని ఉచిత వైద్య సేవలు అందించేందుకు భవిష్యత్తులో కూడా కార్యక్రమాలను కొనసాగిస్తామని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లెపాక సాయిబాబా, అక్షర ఫౌండేషన్ చైర్మన్ యాస రాంకుమార్ రెడ్డి, అధ్యక్షులు ఉప్పు నాగయ్య, శంకర కంటి హాస్పటల్ యూనిట్ హెడ్ శ్రీనివాస్ గారు ఉప సర్పంచ్ ఎలగందుల శ్రీనివాస్, రిటైర్డ్ ఎంప్లాయ్ సంతోష్, ఆర్గనైజర్ శివరంగా, గడ్డం వీరబాబు యాస అక్షయ్ రెడ్డి మొదలగు వారు పాల్గొన్నారు.